


## ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ జితేష్ వి పాటిల్

5వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 23, ఫిబ్రవరి 2025 16 పేజీలు




# దేవాలయ భూములు బడాబాబులకు.. నైవేద్యం

దేవుని భూములు బడాబాబులకు నైవేద్యంగా మారాయి. అత్యంత విలువైన భూములు దేవుళ్ల పేరుతో ఉన్నప్పటికీ వాటికి ఆలన పాలన పట్టించుకొనే నాధుడు కరువవ్వడంతో బడాబాబుల కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. ఫలితంగా దేవాలయాల్లోని దేవుళ్లకు దూపదీప నైవేద్యం పెట్టడానికి నిధులేమితో సతమతమవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 1984ఎకరాల భూమి కోట్లాది విలువైన భూమి కబ్జాకు గురైనట్లు దేవాదాయ శాఖ లెక్కల ప్రకారం తెలుస్తున్నప్పటికీ వాళ్ల చెర నుంచి ఆ భూములకు విముక్తి కలిగించే నాధుడు కరువయ్యారు. ఫలితంగా దేవుళ్లే మా భూముల కు రక్షణ కల్పించండంటి భక్తుల ముందు మొరపెట్టుకొనే స్థితి జిల్లాలో నెలకొంది. కోట్లాది విలువైన భూమి స్వార్ధపరుల చేతుల్లో చిక్కడం దేవుళ్ల భూములకు రక్షణ కల్పించాల్సిన దేవాదా య అధికారులు చేతులెత్త యడంతో కబ్జాదారులు దేవునికే శఠగోపం పెడుతున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దేవుడు మాన్యాలు ఆస్తులను పరిరక్షించే నాధులే కరువయ్యారు.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

**ఉమ్మడి జిల్లాలో కోట్ల విలువైన 1984 ఎకరాలు కబ్జా**

**నిధులు లేక దేవుళ్లకు దూపదీప నైవేద్యం కరువు**

**నిమ్మకు నీరెత్తిన ప్రభుత్వం**

9లో..

ఆలయాల భూములు అన్యాక్రాంతం అవుతున్నప్పటికి కబ్జాదారులు రాజకీయ పలుకుబడితో ఉన్నతాధికారులు సైతం నిమ్మకు ఉండిపోతున్నారు. దేవాలయ భూములను కొంత మంది అధికారులు కారుచౌకగా లీజులకు ఇచ్చి జేబులు నింపుకుంటున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది. దాంతో పాటు లీజుకు ఇచ్చిన దేవాలయ భూములు సముదాయల వివరాలు సైతం పూర్తిస్థాయిలో ఆ శాఖ వద్ద లేకపోవడం గమనార్హం. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల పరిధిలోని 225 దేవాలయ ఆధీనంలో 15వేల ఎకరాల విలువైన భూములు ఉన్నాయి. వీటిలో అతి తక్కువ కౌలుకు 9575 ఎకరాలను లీజుల



# విదేశీ దిగుమతులను పరీక్షకు పంపారా

**ఐపిపిఆర్ లో పది మొక్కలు డిపాజిట్ చేశారా**

**జన్యుపరమైన గ్రీన్‌సిగ్నల్ ఇవ్వబడిందా**

**78లక్షల పామాయిల్ విత్తనాల నేపథ్యమేమి**

**అత్యల్ప కాలపరిమితి విడుదల దేనికి సంకేతం**

**గతంలో రెండేళ్లు పట్టేది కదా**

**సీడ్‌లింగ్ తయారీ వేగం నాణ్యతపై ప్రభావముంటుందా**

అశ్వారావుపేట-ప్రభాతవార్త

తెలంగాణా ఆయిల్‌ఫెడ్ విభాగం విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న ఆయిల్‌పాం సీడ్‌లింగ్స్ (విత్తనాలు) నేపథ్యం ఆలోచింపచేసేదిగా ఉంది. 2021-2022, 2022-2023 ఆర్థిక సంవత్సరాల్లో ఏకంగా 78లక్షల47వేల500 మొలకల్ని మనం వివిధ దేశాలనుంచి తెచ్చుకున్నాం. ఇందుకుగానూ పెద్దమొత్తంలోనే నిధులు ఖర్చుచేశారు. స్ప్రౌట్స్ కోసం మనమెలాగూ విదేశాలమీదనే ఆధారపడాలి. ఐతే మనకు ఎన్ని లక్షలు అవసరమో, వాటిని ఏయే దేశాలు సరఫరా చేయగలవో, ఇందులో నాణ్యత ప్రాధాన్యతగా మనం ఆర్డర్లివ్వడం, ఆమేరకు ఆ దేశాలు మనకు సరుకు డెలివరీ ఇవ్వడం.. ఈ ప్రాసెస్ అంతా ఏణ్ణార్థం నుంచి రెండేళ్ళ సమయం తీసుకునేది. 2012 లో

2వ పేజీలో...

# పుష్ప సినిమాను తలపిస్తున్న అభయారణ్యం

**టూరిస్టులకు, సినిమా షూటింగ్‌లకు కేంద్రంగా ఉమ్మడి జిల్లా అడవులు**

**35వేల ఎకరాల్లో విస్తరించిన అడవి**

**పులులు, వన్యప్రాణుల సంచారం**

**అభయారణ్యంలో కాకతీయుల నాటి దేవాలయాలు, కట్టడాలు**

**పర్యాటకులను కనువిందు చేస్తున్న పులిగుండాల కనకగిరి అడవులు**

ఖమ్మం, ప్రభాతవార్త

“పుష్ప” సినిమాను తలదన్నే రీతిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అడవులను మైమరిపిస్తున్నాయి. 35వేల ఎకరాల్లో విస్తరించిన ఈ అడవులు పులులకు, వన్యప్రాణులకు కిలకిలరావాలు విచే పక్షులకు కేంద్రంగా పులిగుండాల కనకగిరి అడవులు మైమరిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాలోని తల్లాడ రేంజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలూరుపాడు, చంద్రుగొండ రేంజ్ పరిధిలోని, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ, వి.యం.బంజర, ఏన్కూరు, జూలురుపాడు, చంద్రుగొండ మండల పరిధిలో దాదాపు 25వేల ఎకరాల అభయారణ్యం



16లో..

## విదేశీ దిగుమతులను పరీక్షకు పంపారా

(మొదటి పేజీ తరువాయి..)

ఫెడరేషన్ సీడ్‌లింగ్స్ కోసం ఆర్డరిస్తే మనకు 2014లో వాళ్ళు డెలివరీ ఇచ్చిన ఉదాహరణ కళ్ళముందు కదలాడుతున్నది. ఈమధ్యలో జరగాల్సిన సమస్త అధికారిక సాంకేతిక తంతు సుదీర్ఘంగా ఉన్నందున, ఆలస్యం అనివార్యం. అదంతా పూర్తయినప్పుడు మాత్రమే మనకు నాణ్యమైన మొలకలు దిగుమతి అవుతాయనేది ఓ శాస్త్రీయ నిర్ధారణ. ఐతే పైన పేర్కొన్న రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఇంపోర్ట్ కాబడిన సీడ్‌లింగ్స్ విషయంలో అతి తక్కువ సమయంలోనే విదేశాలనుంచి సరుకు వచ్చేసింది. కనిష్ఠంగా కేవలం రెండు మాసాల నుంచి గరిష్ఠంగా 15 నెల్ల సమయాన్ని తీసుకున్నారు. మనం మనకు కావాల్సిన సరుకుని వాళ్లకి ఆర్డరిచ్చి, క్వారెంటైన్ పరీక్షలు వగైరా పూర్తయి నాణ్యమైన మొలకలు దిగుమతి కావాలంటే ఖచ్చితంగా నిర్ణీతనిర్దేశిత సమయం పడుతుంది. ఇలా ఆర్డర్ ఇవ్వగానే అలా వచ్చేయడానికి ఇది ధమ్ బిర్యాని కాదు. ఇంత పెద్దమొత్తంలో రూ.కోట్లు ఖర్చుచేసి తెచ్చుకున్న విత్తన నాణ్యతపై చర్చించుకోవడం అవసరం. అందువల్ల ఏ దేశానికి మన ఫెడరేషన్ ఎప్పుడు, ఎన్ని లక్షల సీడ్‌లింగ్స్ ఆర్డరిచ్చింది, అవెప్పుడు మనకు అందించారు, ఈ మధ్యలోని సమయం ఎన్ని మాసాలు అనే విషయాలను పరిశీలిద్దాం.

### సమాచార హక్కు చట్టం అందించిన వివరాలు

ఎఎస్‌డి కోస్టారికా కంపెనీకి 01.03.2021-30.03.2021 తేదీల్లోను, ధాయ్‌ల్యాండ్, ఇండోనేషియా దేశాల్లోని సెయిమ్‌ఎలైట్ కి 30.03.2021 తేదీన, మలేషియా ఎఫ్‌జివికి 31.03.2021 తేదీన టిఎస్ ఆయిల్‌ఫెడ్ వారు సీడ్‌లింగ్స్ కావాలని ఆర్డర్ ప్లేస్ చేశారు. కాగా 11.05.2021 తేదీన అంటే కేవలం రెండు మాసాల వ్యవధిలోపే తొలిగ్రూప్‌కింద 11.05.2021 న లక్ష సీడ్‌లింగ్స్ మనకు రానేవచ్చాయి. సాంకేతికంగా ఇందులో ఏదేని అసౌకర్యమున్నదా అనే ప్రశ్న సహజంగా ఉదయిస్తుంది. ఎందుకంటే మనకు ఏరకం కావాలో విదేశాలకు ముందే తెలిసే అవకాశం ఉండదు. అందువల్ల ఆ కంపెనీలు మొలకలు, విత్తనాలు సిద్ధం చేసి ఉంచుకోరు. ఒకవేళ ఆర్డర్ రాకపోతే వాళ్లకి నష్టం కదా. సరే దీన్ని కాసేపు పక్కన పెట్టి తత్తిమా తేదీలు పరిశీలిద్దాం. 07.08.2021నుంచి 17.08.2021 తేదీల మధ్యన 350000 (ఐదుమాసాల వ్యవధి), 11.09.2021నుంచి30.09.2021 మధ్యన 450000 (ఆరుమాసాలు), 13.10.2021నుంచి24.10.2021 మధ్యన 7లక్షలు(7మాసాల వ్యవధి), 02.11.2021 నుంచి 18.11.2021 తేదీల్లో 5లక్షల (8మాసాలు) సీడ్‌లింగ్స్ విదేశాలనుంచి మనం డెలివరీ తీసుకోగా, 9నుంచి15 మాసాల కాలపరిమితిలో 7 విడతల్లో 30లక్షల 70వేల మొలకల్ని మనం ఇంపోర్ట్ చేసుకోవడం జరిగింది. మొత్తం 51లక్షల 70వేల సీడ్‌లింగ్స్ అన్నమాట. ఇది 2021-2022 ఆర్థిక సంవత్సర వివరాలు కాగా 2022-2023 కి సంబంధించి కూడా చూద్దాం. ఎఫ్‌జివి మలేషియాకి 03.11.2021, ఎఎస్‌డి కోస్టారికాకు 05.11.2021, ధాయ్‌ఇండోనేషియాల్లోని సెయిమ్ ఎలైట్‌కి 05.11.2021. ఐఓపిఆర్ఐ(ఇండోనేషియా) 27.12.2021 తేదీన ఆర్డర్ ప్లేస్ అయింది. కాగా కనిష్ఠంగా ఐదు మాసాల వ్యవధిలో అంటే 27.05.2022 తేదీన తొలిగా 104000 మొలకలు దిగుమతి అయ్యాయి. అలానే 6నుంచి11 మాసాల వ్యవధిలో 25లక్షల77వేల100 సీడ్‌లింగ్స్ ని మన రాష్ట్రానికి చేరాయి. మొత్తం 78లక్షల47వేల500. అతి తక్కువ సమయంలోనే ఇలా వాళ్ళు మనకు సప్లయ్ చేయడాన్ని గమనించాలి. ఈ ప్రక్రియకు సంబంధించి కనీసం 12మాసాలైనా పూర్తికావాలని అందుకు టెక్నికల్ ప్రాసెస్‌ని కూడా ప్రభాతవార్త ఇంతకుముందే వివరించడం జరిగింది. కాకపోతే పూర్వంలా ఏణ్ణార్ధం రెండేళ్ళు పట్టకపోయినా, మినిమమ్ ఐదుమాసాలైనా ఆగాలని కొందరు నిపుణులు చెబుతున్నారు. మరి ఈ డాటాని గమనిస్తే పెద్దమొత్తంలో అంతకు తక్కువ సమయంలోనే దిగుమతి అయినట్లు తెలుస్తున్నది. దీంతో ఆశించిన నాణ్యత సీడ్‌లింగ్స్‌లో దక్కుతుందా లేదా అనేది శాస్త్రీయ సందేహం. అనేక ప్రాంతాల్లో ఎదురవుతున్న "ఆఫ్‌టైప్" సంక్షోభానికీ ఈ అత్యల్ప కాలపరిమితి దిగుమతులకు ఏదైనా సంబంధం ఉంటుందా అనేది సంబంధిత నిపుణులు పరిశోధించి వెల్లడించాలి.

### ఐఓపిఆర్‌కి శాంపిల్ పంపారా

విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న సీడ్‌లింగ్స్ జన్యుపర నాణ్యత నిర్ధారణకు, అవి విదేశాలనుంచి ఇక్కడికి చేరుకున్నాక, ఒక్కో కంపెనీ లేదా ఒక్కో కన్‌సైన్‌మెంట్ నుంచి కనిష్ఠంగా ఓ 10 అంట్లను శాస్త్రవేత్తలకు పంపాల్సి ఉంది. ఎగ్జిమ్ కమిటీ అప్రూవల్లో ఈవిషయాన్ని నొక్కి చెప్పారు. తెలంగాణా ఆయిల్‌ఫెడ్ వారు విదేశాలనుంచి తెచ్చుకున్న మొక్కలను ఆంధ్రప్రదేశ్ లోని పెదవేగి ఇండియన్ ఆయిల్‌పాం రీసెర్చ్ సెంటర్‌కు శాంపిల్‌గా పంపి తీరాలని అందులో ఖచ్చితమైన నిబంధన విధించారు. ఐతే ఈ ప్రాక్టీసెస్ చేయడంలేదని సమాఖ్యకు చెందిన ఒక అధికారి ఓ దినపత్రికకు ఇచ్చిన వివరణలో స్పష్టం చేశారు. అంతేకాదు.,దీనిపై మరింత సమాచారాన్ని సేకరించేందుకు శనివారం రాత్రి 7గంటల సమయంలో ప్రభాతవార్త.,పెదవేగి సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ప్రసాద్ ని కూడా ఫోన్‌ద్వారా పలుకరించే ప్రయత్నం చేసింది. ఐతే ఆయన ప్రైవేటు ఫంక్షన్‌లో ఉన్నందున మాట్లాడలేకపోయారు. మరి అలాంటప్పుడు నర్సరీల్లో పెంచబడుతున్న లక్షలాది సీడ్‌లింగ్స్‌కి జెనిటికల్ కెపాసిటీ ఉందని చెప్పడానికి వీళ్లదగ్గర ఉన్న ప్రమాణమేంటో వాళ్ళే చెప్పాలి. ఇలాంటి స్థితిలో నర్సరీ నిర్వహణలో ఎవరో క్షేత్రస్థాయి సిబ్బంది మీదనే భారమంతా పడవేస్తే అది పద్ధతి కాదుకదా. ఈ ప్రక్రియ జరగనప్పుడు, మరి ఈ విషయాన్ని ఎవరైతే మనకు సీడ్ సరఫరా చేసిన దేశాలు ఒకవేళ గమనిస్తే.,"మీరు ఈ శాంపిలింగ్ చేయించుకోలేదు కాబట్టి మీకు రీఎంబర్స్ చేయలేమని" చేతులెత్తేసే మన పరిస్థితి ఏమిటో ఆలోచించాలి. అలా జరగాలని కాదు గానీ.,ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా ఎగ్గొట్టడానికి మార్గాలు వెదుకుతారు కదా. చూద్దాం ఏం జరుగుతుందో.,నర్సరీలో విఫలమైన కన్‌సైన్‌మెంట్స్‌కి ఎంతవరకూ పరిహారం వస్తుందో. ప్రతీ పైసా కోస్టారికా నుంచి రాబట్టాలని స్వయానా వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావే ఆదేశించారు. ఈ క్రమంలో మెయిల్స్ వెళ్ళాయి. అవతలి వారి స్పందనేంటో తర్వాతి సంచికల్లో చర్చిద్దాం.

## ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

***నడిగూడెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:***

202425 విద్యా సంవత్సరానికి గాను గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి గాను నేడు ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. పాఠశాలలో 520 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని తెలిపారు. హాల్ టికెట్, బాల్ పాయింట్ పెన్, పరీక్ష ప్యాడ్ తప్పనిసరిగా తీసుకొని ప్రవేశ పరీక్షకు హాజరుకావాలని కోరారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్తు, మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

## ఇంటి పన్ను బహిష్కరిస్తాం

***నడిగూడెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:***

నడిగూడెం మండలం వేణుగోపాలపురం గ్రామంలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు శనివారం ఎంపీడీవో సంజీవ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. గత ఐదు నెలలుగా గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. గ్రామంలో సమస్యలు తిష్ట వేస్తున్నా గ్రామ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఇంటి పన్నును బహిష్కరిస్తామని వివరించారు. రెండు రోజుల్లో గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. రేఖ వంశీ, నేసిన సురేష్, రిసికేశ్, సిద్దు, బోసు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం విరాళం

**నడిగూడెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన మామిడి విక్రమ్ ఇటీవల మృతి చెందగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లెపు శ్రీనివాస్ శనివారం మృతుని కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం నూనె డబ్బాను విరాళంగా అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపు తిరుమలేష్, గుంజ తిరుమలేష్, బాలేమియా, మురళి, పల్లపు నాగరాజు, దేవరంగుల రాము, ఎల్లయ్య, రాజశేఖర్, శ్రీకాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన కోలిండియా అథ్లెటిక్స్ పోటీలు

**- కొత్తగూడెం వేదికగా బరిలో దిగిన 9 బొగ్గు సంస్థల జట్లు**

**- తొలిరోజు పోటీలను ప్రారంభించిన డైరెక్టర్ సత్యనారాయణరావు**

**కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో శని, ఆదివారాలలో నిర్వహించే కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా పురుషుల) పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సింగరేణి డైరక్టర్ (ఈ ఎం) డి.సత్యనారాయణ రావు విచ్చేశారు. ముందుగా ఎస్‌పిసి సిబ్బంది స్పోర్ట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముఖ్య అతిథి సింగరేణి డైరక్టర్ (ఈ ఎం) డి.సత్యనారాయణ రావు ఒలంపిక్ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఒలంపిక్ జ్యోతిని వెలిగించి బెలూన్‌లను ఎగురవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి సింగరేణి డైరక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణరావు ప్రారంభ ఉపన్యాసంలో



2024-25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్(మహిళా,పురుషుల) పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని, క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలుపుతూ ఈ పోటీలలో పాల్గొనే కోల్ ఇండియా పరిధిలోని లోని 9 బొగ్గు సంస్థల జట్లు అయిన సింగరేణి, బిసిసిఎల్, సిసిఎల్, సిఎంపిడిఐ, ఈసిఎల్, ఎన్‌సిఎల్, ఎస్‌ఈసిఎల్, ఎంసిఎల్,డబల్యూసిఎల్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిఎం(పర్సనల్) వెల్ఫే ర్, ఐఆర్ అండ్ పిఎం శ్రీమతి కవితా నాయుడు గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిధులుగా గుర్తింపు సంఘం (ఏఐటియూసి) అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య , ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ పి రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్)లు కే.అజయ్ కుమార్, జి.రాజేంద్ర ప్రసాద్, అజయ్ కుమార్, వై.వి.ఎల్.వరప్రసాద్,






బి.శివ కేశవ రావు, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, అధికారులు, యూనియన్ నాయకులు, పాల్గొన్నారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి




**- శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**






కొత్తగూడెం క్రైం, (ప్రభాతవార్త): జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్‌ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సిఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మూడవ బహుమతి : కృష్ణ సురివాస్, ఎస్ఈసిఎల్



..... 400 మీటర్స్.....

మొదటి బహుమతి : నరేష్, బారిక్, ఎంసిఎల్

రెండవ బహుమతి : రమేష్ బౌరీ, ఈసిఎల్

మూడవ బహుమతి : కందుల రమేష్, సింగరేణి

...5000 మీటర్స్(మెన్స్)....

మొదటి బహుమతి : వికాస్ మారండి, సిసిఎల్

రెండవ బహుమతి : పి. అవినాష్, సింగరేణి

మూడవ బహుమతి : ఆజేశ్వర్, డబల్యూసిఎల్

...110 మీటర్స్(హార్డుల్స్) మెన్స్....

మొదటి బహుమతి : ధనుంజయ్ సెంద్రియా, సిసిఎల్

రెండవ బహుమతి : సామీల్ కొరా, ఈసిఎల్

మూడవ బహుమతి : పుష్పేంద్ర సింగ్, డబల్యూసిఎల్

...100 మీటర్స్(హార్డుల్స్) వుమెన్స్....

మొదటి బహుమతి : కమిలి నాయక్, ఎంసిఎల్

రెండవ బహుమతి : ఎం. విజయ శాంతి, సింగరేణి

మూడవ బహుమతి : జానకి సింగ్, ఎస్ఈసిఎల్

.... 100 మీటర్స్ మెన్స్.....

మొదటి బహుమతి : శంతను పాటియర్, డబ్ల్యూసిఎల్

రెండవ బహుమతి : ధనుంజయ్ సెంద్రియా, సిసిఎల్

మూడవ బహుమతి : కృష్ణ సురివాస్

....3000 మీటర్స్(వుమెన్స్)...

మొదటి బహుమతి : అనిమా కుజూర్, ఎస్ఈసిఎల్

రెండవ బహుమతి : రస్మిత ఒరమ్, ఎంసిఎల్

మూడవ బహుమతి : మనీషా హెబ్రామ్

# అట్టహాసంగా ప్రారంభమైన కోలిండియా అథ్లెటిక్స్ పోటీలు

**- కొత్తగూడెం వేదికగా బరిలో దిగిన 9 బొగ్గు సంస్థల జట్లు**

**- పోటీపోటీగా తలపడిన క్రీడాకారులు**

కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - (ప్రభాతవార్త): సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి కొత్తగూడెం ప్రకాశం



స్టేడియంలో శని, ఆదివారాలలో నిర్వహించే కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా పురుషుల) పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సింగరేణి డైరెక్టర్ (ఈ ఎం) డి.సత్యనారాయణ రావు విచ్చేశారు. ముందుగా ఎస్ పిసి సిబ్బంది స్పోర్ట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, ముఖ్య అతిథి సింగరేణి డైరెక్టర్ (ఈ ఎం) డి.సత్యనారాయణ రావు ఒలంపిక్ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఒలంపిక్ జ్యోతిని వెలిగించి బెలూన్‌లను ఎగురవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణరావు ప్రారంభ ఉపన్యాసంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని, క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక ధృడత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలుపుతూ ఈ పోటీలలో పాల్గొనే కోల్ ఇండియా పరిధిలోని లోని 9 బొగ్గు సంస్థల జట్లు అయిన సింగరేణి, బిసిసిఎల్,



సిసిఎల్, సిఎంపిడిఐ, ఈసిఎల్, ఎన్సిఎల్, ఎస్ఈసిఎల్, ఎంసిఎల్,డబల్యూసిఎల్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ అండ్ పిఎం శ్రీమతి కవితా నాయుడు గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో విశిష్ట అతిథులుగా గుర్తింపు సంఘం (ఏఐటియూసి) అడిషనల్ జనరల్ సెక్రటరీ




మిరియాల రంగయ్య , ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి ) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఒఏఐ వైస్ ప్రెసిడెంట్ పి రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, జి.రాజేంద్ర ప్రసాద్, అజయ్ కుమార్, వై.వి.ఎల్.వం ప్రసాద్, బి.శివ కేశవ రావు, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్ , అధికారులు, యూనియన్ నాయకులు, ,స్పోర్ట్స్ సూపర్ వైజర్ లు , వెల్ఫేర్ ఎస్ పిసి, ఈ ఎం, సివిల్, మెడికల్, ఫారెస్ట్ శాఖల సిబ్బంది, 9 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

- మొదటి రోజు ఆటల పోటీల విజేతల వివరాలు

...ఆర్చరీ...

మొదటి బహుమతి : ఎన్.అఖిల్, సింగరేణి

రెండవ బహుమతి : నిఖిల్, డబల్యూసిఎల్

మూడవ బహుమతి : సెడ్ కుమార్, ఎస్ఈసిఎల్

....రన్నింగ్ మహిళా విభాగం 100 మీటర్స్....

మొదటి బహుమతి : ప్రియా ఒరమ్, ఎంసిఎల్

రెండవ బహుమతి : డాక్టర్ సుదిసన్ మండల్, సిసిఎల్

మూడవ బహుమతి : ఈ.సుష్మ, సింగరేణి

...400 మీటర్స్...

మొదటి బహుమతి : ప్రియా ఒరమ్, ఎంసిఎల్

రెండవ బహుమతి : త్రిప్తి పూరి, ఎన్సిఎల్

మూడవ బహుమతి : రుక్మని, ఎస్ఈసిఎల్




...800 మీటర్స్...

మొదటి బహుమతి : అనిమా కుజూర్, ఎస్ఈసిఎల్

రెండవ బహుమతి : త్రిప్తి పూరి, ఎన్సిఎల్

మూడవ బహుమతి : లక్ష్మీ ఒరన్, సిసిఎల్

... రన్నింగ్ పురుషుల విభాగం 800 మీటర్స్



మొదటి బహుమతి : రాజ్ కుమార్ ఒరమ్, బిసిసిఎల్

రెండవ బహుమతి : ఎస్.క్రాంతి కిరణ్, సింగరేణి

మూడవ బహుమతి : రాజ్ కుమార్, డబల్యూసిఎల్

....డిస్కస్ త్రో (మహిళా విభాగం)...

మొదటి బహుమతి : మాన్విత, సింగరేణి

రెండవ బహుమతి : ఇందు బాల, ఎన్సిఎల్

మూడవ బహుమతి : పింకి నాహక్, సిసిఎల్

...డిస్కస్ త్రో (పురుషుల విభాగం)....

మొదటి బహుమతి : సుబ్రతా మండల్, ఈసిఎల్

రెండవ బహుమతి : ఆశీష్ కుమార్, ఎన్సిఎల్





మూడవ బహుమతి : ప్రవీణ్ చంద్ర మిశ్రా, బిసిసిఎల్

....ట్రిపుల్ జంప్ (పురుషుల విభాగం)...

మొదటి బహుమతి : సంతు పటస్, ఎంసిఎల్

రెండవ బహుమతి : అవినాష్, సిసిఎల్

మూడవ బహుమతి : అభిమన్యు బాటియ, ఎన్సిఎల్

... ట్రిపుల్ జంప్ ( మహిళా విభాగం)...

మొదటి బహుమతి : కమిలి నాయక్, ఎంసిఎల్

రెండవ బహుమతి : ఈ.సుష్మారాణి, సింగరేణి

మూడో బహుమతి : డాక్టర్ సుజిష్ణ మండల్, ఈసీఎల్

....హై జంప్ (పురుషుల విభాగం)...

మొదటి బహుమతి: దీపక్ కుమార్, సిసిఎల్

రెండవ బహుమతి : రూపేష్, ఎస్ఈసిఎల్

మూడవ బహుమతి : రింకు ఉరఫ్ నయీమ్ బాబు, ఎన్ సిఎల్

... సైక్లింగ్‌లో....

మొదటి బహుమతి: వి.తిరుపతి రెడ్డి, సింగరేణి

రెండవ బహుమతి : రుమంచి పటేల్, ఎంసిఎల్

మూడవ బహుమతి : సచిన్, డబల్యూసిఎల్

.... హై జంప్(మహిళల విభాగం...

మొదటి బహుమతి: జానకి సింగ్, ఎస్ఈసిఎల్

రెండవ బహుమతి : మమతా ఒరమ్, ఎంసిఎల్

మూడవ బహుమతి : లలిత కుమారి, సిసిఎల్

**CHANGE OF NAME**

I, AMGOTH RAVINDRA NAIK, S/o AMGOTH BABU, residing at H.No: 1-121, Kotha Thanda Village, Andanala Padu, Mannegudem, Seerole Mandal, Mahabubabad District, Telangana State - 506381, have changed my name to **AMGOTH RAVINDAR NAIK.** Henceforth, I shall be known as **AMGOTH RAVINDAR NAIK** for all purposes.

# బహుజన్ సమాజ్ పార్టీలో 15 కుటుంబాలు చేరిక

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండల పరిధిలోని నాయకుల కాలనీ గ్రామానికి చెందిన 15 కుటుంబాల ప్రజలు బహుజన్ సమాజ్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో శనివారం బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. జిల్లా ఇంచార్జ్ తడికల శివకుమార్ పార్టీ కండువా కప్పి వారిని సగర్వంగా పార్టీ లోకి ఆహ్వానించారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ.. బహుజన్ సమాజ్ పార్టీలోకి నాయకుల కాలనీ గ్రామస్తులు రావడం ఎంతో శుభ పరిణామం అని, అంబేద్కర్ మిషనరీ లో భాగస్వామ్యం అవ్వడం అనేది ఈ గ్రామస్తుల చైతన్యానికి నిదర్శనం అని అన్నారు. పార్టీ నిరంతరం ఈ కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. బహుజన రాజ్యాధికారానికి ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలు ఐక్యమవ్వాలని బహుజన సమాజ్ పార్టీ చేసే ఉద్యమంలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, పార్టీ మండల కార్యదర్శి నక్క సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అటవీ ప్రాంతాల్లో వెంటనే తునికాకు మోడెం నరికించాలి

## -సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ

చర్ల, ప్రభాతవార్త :

జిల్లాలో అటవీ ప్రాంతంలో తునికాకు సేకరణకు మోడం విస్తృతంగా నరికించాలని 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని, గత బోనస్ బకాయిలు చెల్లించాలని, బీమా సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో శనివారం చర్ల రేంజర్ అధికారికి సీపీఐ(ఎం.ఎల) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు కె .రంగారెడ్డి, జిల్లా నాయకురాలు కె .కల్పన, దాసరి సాయి, మునిగేలా శివ ప్రశాంత్ సుజాత ,మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య ,సరళ ,లక్ష్మక్క, కృష్ణ,నాగరాజు, రాజశేఖర ,రామ్ శెట్టి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కె. రంగారెడ్డి మాట్లాడుతూ.. తునికాకు సేకరణ ద్వారా సుమారు 13 లక్షల మంది కి ఉపాధి లభిస్తుందని ఇది ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయం తర్వాత ఆదివాసులకు ఇతర పేదలకు రెండో ఆదాయంగా ఉంటుందని ఆయన అన్నారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి తునికాకు సజావుగా నడిపించాలని మోడెం నరికించే పనులు చేపట్టాలని రంగారెడ్డి డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




# గిరిజన అభ్యర్థులంటే ఇంత చిన్న చూపా

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యా శాఖ అధికారులకు గిరిజన అభ్యర్థులంటే ఇంత చిన్న చూపా గ్వార్ బాయ్ ట్రైబల్ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ రాంబాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ప్రింటీమీడియా ప్రెస్ క్లబ్ నందు ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పటి విద్యా శాఖ అధికారులు తప్పుల తడకతో ఏజెన్సీ 2008 డిఎస్సీ అభ్యర్థుల జాబితాను ప్రకటించడం వల్ల సుమారు 200 మంది గిరిజన అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందని వాపోయారు. తప్పును సవరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కళ్లకు కట్టినట్లు తప్పులను ఎత్తి చూపిన తప్పు జరగలేదంటూ మోసం చేసే పరిస్థితిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారులు ఉన్నారని ఆరోపించారు. 30శాతం డిఈడీ అభ్యర్థుల వలన నష్టపోయిన బిఎడ్ అభ్యర్థులంటే ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టిలో ఉద్యోగం చేస్తున్న వారని అర్థం నిజం చేస్తూ ప్రకటించిన ఎఫెక్టెడ్ 30శాతం 215 లిస్టులో 182 మంది నష్టపోనీ ఉద్యోగం చేస్తున్న వారి పేర్లు ప్రకటించారని, 215 లిస్టులో కేవలం 33 మంది మాత్రమే ఎఫెక్ట్ అయిన అభ్యర్థుల పేర్లు ఉంచడానికి చూస్తే గిరిజనుల పట్ల విద్యాశాఖ అధికారులకు ఎంత చిన్న చూపో అర్థం చూసుకోవచ్చని మండిపడ్డారు. ప్రకటించిన జాబితాలో తప్పులున్నాయని ఆధారాలతో చూపించిన మంత్రులు సబ్ కమిటీ మెంబర్స్ లా డిపార్ట్మెంట్ నుండి అనుకూలంగా చేయవలసిందిగా కోరిన విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదన్నారు. దీని వల్లన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో 191 మంది గిరిజన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఏజెన్సీ గిరిజన డిఎస్సీ 2008 అభ్యర్థులకు న్యాయం చేయాలని గ్వార్ బాయ్ ట్రైబల్ సేవ సంఘం తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో భూక్యా చిరంజీవి, భూక్యా ఏసు తదితరులు పాల్గొన్నారు.



# నేడు జరిగే ఆరోగ్యం పై అవగహన కార్యక్రమ సమయం మార్పు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22 :

ఇగ్నైటింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని దసరా మండపం ఎదురుగా ఉన్న పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం అదివారం సాయంత్రం 4.30 గంటలకు నిర్వహించనున్నట్లు పెన్షనర్ల సంఘం అధ్యక్షులు జీ భూషణరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ముందుగా అనుకున్న ఈ కార్యక్రమం అనివార్య కారణాలతో సాయంత్రం 4.30గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అసౌకర్యానికి చింతిస్తున్నామని, సమయం అతను గమనించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒబెసిటీ, చక్కెర వ్యాధి, థైరాయిడ్, పిసిఓడి కొలెస్ట్రాల్, గ్యాస్ట్రిక్ వంటి జీవనశైలి వ్యాధులు, వాటి సమస్యలపై అవగాహన కార్యక్రమం ఉంటుందని అన్ని వయసుల వారు పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యూట్రిషనిస్టులు, హెల్త్ అండ్ వెల్త్ వెల్నెస్ కోచ్ ఎల్ చందులాల్, తదితరులు పాల్గొని, ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తారని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.




# పలువురిని పరామర్శించిన పాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:

బూర్గం పహాడ్ గ్రామానికి చెందిన సాధనాల నాగేశ్వరరావు 24 గంటల కడుపు నొప్పి రావడంతో కొన్ని రోజుల క్రితం ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు వారి స్వగృహానికి వెళ్లి నాగేశ్వరరావుని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామానికి చెందిన గొల్ల కోటేశ్వరరావు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నా కోటేశ్వరరావును పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# అడ్వకేట్ వసంతరావును కలిసిన భద్రాద్రి న్యాయవాదులు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పిషరీస్ కోపరేటివ్ కార్పొరేషన్ మరియు కోపరేటివ్ రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్గా నియమితులైన హైకోర్టు సీనియర్ అడ్వకేట్ టి.వసంతరావుకు భద్రాచలం బార్ అసోసియేషన్ అడ్వకేట్ పాయం రవివర్మ, గౌతమ్ కుమార్లు శుభాకాంక్షలు తెలియజేశారు.



# మరోసారి నియోజకవర్గ బి .బ్లాక్ మహిళ అధ్యక్షురాలుగా బర్ల నాగమణి నియామకం

## కష్టానికి తగిన ఫలితం

## నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తలకే మళ్లీ పట్టం

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:

కాంగ్రెస్ అధిష్టానం మరోసారి పినపాక నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలుగా బర్ల నాగమణిని నియమించినట్లుగా ఆ పార్టీ జాతీయ మహిళా అధ్యక్షురాలు అలకలంబ ఆదేశాల మేరకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు ప్రకటించారు. ఈ మేరకు శనివారం హైదరాబాదులోని గాంధీభవన్లో నియామక పత్రాన్ని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా అందుకున్నారు. కష్టానికి తగిన ఫలితం పొందడం పట్ల ఆమె అభిమానులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం



చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పట్ల విధేయతగా పనిచేశానని అధికారంలోకి వచ్చినప్పుడు అదే విధంగా పార్టీ అభివృద్ధికి కృషి చేశానని తన కష్టానికి ప్రతిఫలంగా మరోసారి నాకు పదవి అప్పగించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అలకలాంబ , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీత



రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ పట్ల ఎప్పుడు విధేయతగా ఉంటానని అన్నారు . తన వెన్నంటే ఉంటూ నియోజకవర్గం లో మహిళా సభ్యత్వాలు అధికంగా చేసేందుకు తోడ్పాటు అందించిన జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న అని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టి సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలకు చేరే విధంగా ఇంటింటికి సంక్షేమ పథకాల లబ్ధిదారులకు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని అన్నారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి



**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:*

ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సిబ్బందికి సూచించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఫిబ్రవరి 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ, ఏపీఓలకు రెండో విడత శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నికల సిబ్బందికి పోలింగ్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల ముందు రోజే సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అక్కడ తమకి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఓటర్ల జాబితా, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎలక్షన్ సామాగ్రి అన్ని పరిశీలించుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 26వ తేదీన ఉదయం కొత్తగూడెంలోని శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఉంటుందని, ఆరోజు అందరూ విధిగా సమయపాలన పాటించి మీకు సంబంధించినటువంటి పోలింగ్ సామాగ్రిని తీసుకొని కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లవలసిందిగా ఆదేశించారు. ఫిబ్రవరి 27 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియజేయడం, క్రాస్ చెక్ చేసుకోవటం, నాలుగు గంటలకు ఆఖరి ఓటర్ ఓటు వేసిన తర్వాత బాక్సులు అన్నీ సీల్ చేసి నేరుగా నల్గొండ కలెక్టరేట్ కు అందజేయాలని తెలిపారు. పోలింగ్ అధికారులు అందరూ బాధ్యతగా ఎన్నికల విధులను ప్రశాంతమైన వాతావరణంలో రహస్య ఓటింగ్ పద్ధతిలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెంట్ లు దార ప్రసాద్, రంగ ప్రసాద్, జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనీ పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్, అశోక్ మరియు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించండి



**- ఉమ్మడి జిల్లా స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించిన జిల్లా క్రీడల అధికారి**

*కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:*

జిల్లా ఆమేచూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇక్కడి 3 ఇంక్లైన్ లోని తెలంగాణ క్రీడ మైదానం నందు ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో ఉభయ జిల్లాలలోని పలు మండలాలకు చెందిన 150 మంది బాల,బాలికలు ఈ పోటీల్లో పాల్గొనగా ఇందులో రాష్ట్ర జాతీయ స్థాయిలో పథకాలు గెలుపొందిన క్రీడాకారులు పాల్గొనడం విశేషం. ఉదయం జరిగిన రెజ్లింగ్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా క్రీడాధికారి పరందామ రెడ్డి పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో అన్ని రకాల క్రీడలకు సంబంధించి కలెక్టర్ సహకారంతో శిక్షణ సామాగ్రి అందజేయడం జరిగింది. రెజ్లింగ్ క్రీడకు కూడా కావలసిన శిక్షణ సౌకర్యాలను కూడా కలెక్టర్ త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఇటీవల జరిగిన రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో కూడా అనేకమంది జిల్లా క్రీడాకారులు పతకాలు గెలుపొందడం జరిగిందని, అలాగే బాల, బాలికలు యువతీ, యువకులు పట్టుదలతో కృషిచేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు గెలుపొంది జిల్లా ఖ్యాతిని



చాటాలని, ప్రతిభవంతులైన క్రీడాకారులను కలెక్టర్ గారు ఎంతగానో ప్రోత్సహిస్తారని ఆయన తెలిపారు. అనంతరం పోటీలు వయసు ,బరువును కేటగిరీలుగా విభజించి పలు విభాగాల్లో పోటీలు రాత్రి వరకు నిర్వహించగా క్రీడాకారులు పలువురు రాష్ట్ర ,జాతీయ స్థాయి క్రీడాకారులతో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి గెలుపొందగా అనంతరం జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నాగ సీతారాములు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్దన్న బాబు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు జి.యుగంధర్ రెడ్డిలు పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లారెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.నిహారిక, జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షులు ఐ. ఆదినారాయణ, త్రీ ఇంక్లైన్ మాజీ సర్పంచ్ ఆంగోతి మోతి, ఎం.పి.టి.సి బోడ శారద, కోచ్ లు ఏ.వెంకటప్రసాద్, బి.తరుణ్, టీ.మానస, ఫిజికల్ డైరెక్టర్స్ మోతిలాల్, రవి, శ్వేత ,రజిని, రాకేష్, మహేష్ ,రజనీకాంత్, 3 ఇంక్లైన్ కాంగ్రెస్ కార్యకర్తలు గాంధీ, కుమార్, కొమురయ్య, కృష్ణ, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రావదు






**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:*

మార్చి రెండవ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసంలో చేయవలసిన ఏర్పాట్లపై శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, మసీదుల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్త ఎప్పటికప్పుడు పరిశుభ్రం చెయ్యాలని, మంచినీటి సరఫరా లో భాగంగా బావులు, ట్యాంకులు శుభ్రం చేసి బ్లీచింగ్ చెల్లించాలని పంచాయతీ అధికారులు ఆదేశించారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రార్థన సమయానికి అనుగుణంగా రెండు పూటలా త్రాగునీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని, మసీదు పెద్దలకు ఆ ప్రాంతం లైన్మెన్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. వేసవిలో ఎండ భావం వల్ల ఇబ్బందులు కలక్కుండా ముందస్తు చర్యలు, పర్యవేక్షణ చేపట్టాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రార్థన మందిరాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయవలసిందిగా పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. రంజాన్ పర్వదినం రోజు సరిపడా పాలు అందుబాటులో ఉండే విధంగా విజయ డైరీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయవలసిందిగా సిపిఓ సంజీవరావు ఆదేశించారు. జిల్లాలోని ఉన్న మసీదులు మరియు వాటి మత పెద్దల వివరాలను అందజేయాల్సిందిగా కలెక్టర్ కోరారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రజలకు వస్తువులు కొనుగోలు చేయటానికి ఇబ్బందులు కలగకుండా ఎక్కువ సమయం దుకాణాలు తెరిచి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమోళి,వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పోలీస్ శాఖ అధికారులు, కార్మిక శాఖ అధికారి, ఆర్ ఎం బి ఈఈ వెంకటేశ్వర్లు మరియు విద్యుత్ శాఖ అధికారులు, ముస్లిం మత పెద్దలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## ఘనంగా బాలమేళా



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం మండల పరిధిలో శనివారం కాంప్లెక్స్ పరిధి బాలమేళా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల విద్యార్థులకు ఎఫ్.ఎల్.ఎన్ పథకంలో గల అంశాలలో పోటీలు నిర్వహించి బహుమతులను పంపిణీ చేశారు. స్టోరీ టెల్లింగ్, పద్య పఠనం, లెక్కల గారడీ మొదలు అంశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు చక్కని డిక్షనరీలను అందించారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం, సీఆర్పీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో పేరెంట్స్‌కి క్రీడా పోటీలు





*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:*

స్థానిక భజన మందిర్ రోడ్‌లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది. స్థానిక ప్రగతి మైదానంలో పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులకు కూడా పోటీలు నిర్వహించండం జరిగింది. తల్లితండ్రులు ఎంతో ఉత్సాహంగా క్రీడలలో పాల్గొని ఆనందించారు. కొంతమంది పేరెంట్స్ పాటలు పాడి అలరించారు. మొత్తం మీద పేరెంట్స్ తమ బాల్యాన్ని గుర్తుచేసుకొని ఆనందించారు. పోటీలలో గెలుపొందిన తల్లితండ్రులకు, పిల్లలకి బహుమతులు అందించండం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి.యస్.ఎన్ మూర్తి, ఏ.జీ.ఎం జయప్రకాష్, ప్రీప్రైమరీ కో ఆర్డినేటర్ జయశ్రీ, ఇంచార్జి రేణుక ఉపాధ్యాయని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో బడెన్ పావెల్ జయంతి



*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:*

స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు బడెన్ పావెల్ జయంతి సందర్భంగా ఈరోజు ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఎస్ జీ ఎఫ్) ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లోని చిల్డ్రన్స్ పార్క్ లో ఉన్న బడెన్ పావెల్ విగ్రహానికి స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరి మెహరున్నిసా పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్జీఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసీం, జిల్లా బాధ్యులు హైమావతి, నసీమ్ పాషా, సోన, కళ్యాణి, విజయ్ కుమార్, డింపుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# 50 ఆకుల తునికాకు కట్టకు ఆరు రూపాయలు చెల్లించాలి

## - సకాలంలో టెండర్లు పిలిచి ప్రూనింగ్ పనులు చేపట్టాలి



*పాల్వంచ రూరల్, - ప్రభాతవార్త:* మల్లారం ఎస్టీ గుంపు ఉల్వనూరు లక్ష్మీదేవిపల్లి అడ్డా రోడ్డు సీసీఐ గ్రామశాఖ మహాసభ వజ్జా వాసు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు, సీపీఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు పాల్గొని మాట్లాడారూ... ప్రభుత్వం 2025 సీజన్‌లో తునికాకు సేకరణ కాంట్రాక్టర్లను ఆహ్వానించి టెండర్లు పిలిచి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులు గిరిజన పేద గిరిజనేతరులు, వ్యవసాయ సీజన్ తర్వాత రెండవ పంటగా భావిస్తున్న తునికి ఆకు సేకరణ 50 ఆకుల కట్టకు రూ.6 చెల్లించాలని, గతంలో పెండింగ్‌లో ఉన్న బోనస్ పైసలు ఆకు సేకరణ కన్నా ముందే వారికి చెల్లించాలని, గతంలో పెండింగ్‌లో ఉన్న బోనస్ పైసలు ఆకు సేకరణ కన్నా ముందే వారికి చెల్లించాలని, గతంలో పెండింగ్‌లో ఉన్న బోనస్ పైసలు ఆకు సేకరణ కన్నా ముందే వారికి చెల్లించాలని, 14 జిల్లాల్లో లక్షలాది మంది జీవనోపాధి తునికాకు సేకరణ అని వారికి పని సమయంలో ప్రమాదం జరిగితే 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి శ్రీనివాసరావు, నిట్ట అమృతరావు, వజ్జా వాసు, మహ్మద్ పాషా, మహంకాళి తిరుపతిరావు, గుగులోత్ బద్యా నాయక్, కోరెం స్వర్ణలత, చుక్కమ్మ, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ స్కూల్ గా ఎం.పీ.పీ.ఎస్ ఉయ్యాల బడవ

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:* మండలంలోని చాతకుండా కాంప్లెక్స్ లెవెల్‌లో ఎఫ్ఎల్ఎన్ బాలమేళ కార్యక్రమంలో భాగంగా కాంప్లెక్స్ హెచ్ఎం స్ట్రాంగ్ టీచర్ ప్రతి పాఠశాలకు వెళ్లి ఆ పాఠశాల రికార్డ్స్, పాఠశాల పరిసరాలు అక్కడ పిల్లల సామర్థ్యాలను పరీక్షించగా ఒకటవ తరగతి నుండి ఐదో తరగతి వరకు ఎంపీపీఎస్ ఉయ్యాల బడవ పాఠశాల నుండి విద్యార్థులు రాష్ట్రాలు వాటి రాజధానులు వారు మాట్లాడే భాషతోపాటు తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల పేర్లు, జిల్లాలోని అన్ని మండలాల పేర్లు, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పేర్లు, దేశం నుండి మండలం వరకు వివిధ హోదాలో పనిచేస్తున్న వారి పేర్లను అత్యవసర సర్వీసులైన అన్ని టోల్ ఫ్రీ నెంబర్లు వాటి యొక్క ప్రాధాన్యతను, అదేవిధంగా ప్రతి ఒక్కరూ వేమన పద్యాలు, మరి తాత్పర్యం జిల్లాలో కలెక్టర్ ప్రవేశపెట్టిన





100 డేస్ ప్రోగ్రామ్స్, రాత అంశాలను పరిశీలించి కాంప్లెక్స్‌లోనే ఒక బెస్ట్ స్కూల్‌గా ప్రశంసా పత్రంతో పాటు మెమొంటో శాలువాతో ఇరువురు ఉపాధ్యాయులును పాయం ఆనందరావు (ఏ.టీ.ఎఫ్ జిల్లా అధ్యక్షులు), బానోత్ రాములు నాయక్ (టీఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) వారిని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఏ. నాగ రాజశేఖర్, మండల విద్యాశాఖ అధికారి, కాంప్లెక్స్ హెచ్ఎం పి.కృష్ణయ్య, మైలారం కాంప్లెస్ హెచ్ఎం రాజమోళి, లక్ష్మీదేవిపల్లి హైస్కూల్ హెచ్ఎం కొండలరావు, కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పిల్లలు కలిసి వారికి ఈరోజు బెస్ట్ స్కూల్ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం ఎఫ్ఎల్ఎన్ బాలమేళాలో వివిధ అంశాలలో పిల్లల సామర్థ్యాలను పరీక్షించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది.

# దేశాన్ని అప్పుల ఊబిలోకి నెడుతున్న మోడీ ప్రభుత్వం

## రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలి

*ములకలపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:* కేంద్ర నరంద్రమోడీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల ఊబిలోకి నెడుతుందని తెలంగాణ రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ కేంద్రంపై విమర్శించారు. మండల పరిధిలోని మదారంలో సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ నిర్వహించిన మండల సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.54లక్షల కోట్లు, బిజెపి ప్రభుత్వం 239లక్షల కోట్లు మేర చేసిన అప్పుకు ప్రతీ సంవత్సరానికి లక్షల కోట్లు పన్ను చెల్లిస్తూ దేశ సంపదను దారాదత్తం చేస్తుందని ఆరోపించారు. బడ్జెట్‌లో కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన బడ్జెట్ రూపొందించి ప్రజలు,




కష్టజీవులు, కార్మికులకు బడ్జెట్‌లో మొండిచేయి చూపిందని ఎద్దేవా చేశారు. కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని కార్మికులు డిమాండ్ చేస్తుంటే పట్టించుకోకుండా కార్మికుల కష్టాన్ని కార్పొరేట్‌లకు అప్పగిసు ందని అన్నారు. రైతులు కార్మికులు వ్యవసాయ కార్మికులకు బడ్జెట్‌లో కోత పెట్టి పెట్టుబడిదారులకు అనుకూలంగా నిధులు కేటాయించారన్నారు. దేశంలో పేదవాడు పేదవాడిగానే మిగిలిపోతున్నాడని, కోటీశ్వరుడు శతకోటీశ్వరుడు అవుతున్నాడని ఆ విధంగా కేంద్రం వ్యవహరిస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కార్మికులు భవిష్యత్ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. విద్యుత్ సంస్కరణ బిల్లును రద్దు చేయాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, బడ్జెట్‌లో కేటాయించిన ప్రతీపైసా ప్రజల సంక్షేమానికి ఉపయోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార ్యదర్శి ముదిగొండ రాంబాబు, రైతు సంఘ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, రైతు సంఘ మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్, సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, మాలోత్ రావూజ, గోపగాని లక్ష్మి నర్సయ్య, శ్రీరాముల ప్రసాద్, గడ్డం వెంకటేశ్వర్లు, నర్సమ్మ, భూక్యా సామిని, ఒరుగంటి శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతి బాపులే కలశాలలో మొదటి వార్షికోత్సవం

*చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి ప్రభాతవార్త* మండల కేంద్రంలో గల మహాత్మా జ్యోతి బాపులే డిగ్రీ కళాశాల మొదటి వార్షికోత్సవాన్ని ప్రిన్సిపాల్ షేక్ బురాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి రియజనల్ కో ఆర్డినేటర్ రాంబాబు ముఖ్య అతిథిగా హాజరు అయి జ్యోతి ప్రజ్వలన వెలిగించి సాంస్క ృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రియజనల్ కో ఆర్డినేటర్ రాంబాబు మాట్లాడుతూ మండల కేంద్రంలో మహాత్మా జ్యోతి బాపులే డిగ్రీ కళాశాల స్థాపించి ఎంతో మంది పెద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు అలాంటి కళాశాల మొదటి వార్షికోత్సవాన్ని నిర్వహించుకోవడం చాల సంతోషంగా వుందని అన్నారు ఈ సందర్భంగా ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు .సాంస్క ృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సరదాగా మొదటి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సాంఘీక



సంక్షేమ గురుకుల బాలురు కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఇంచార్జీ విజయలక్ష్మి ,ట్రైబల్ వెల్ఫేర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ చైతన్య, మహాత్మా జ్యోతి బాపులే డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం వేణు, రాంబాబు, రాము, భరణి, రేణుక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:* మండలంలోని కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానంలో శుక్రవారం పురస్కరించుకొని దేవస్థానం ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచామృతాలతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో అమ్మవారి జన్మస్థానం వద్ద పుసుపు, కుంకుమ, గాజులు సమర్పించిన తర్వాత అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభపై ఘనంగా బాలమే ళ



*ఆళ్లపల్లి ఫిబ్రవరి22 ప్రభాతవార్త.* విద్యార్థులలో ప్రతిభను వెలుగు తీయటానికి ఎఫ్ ఎల్ ఎన్ బాలమేళ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఎం ఈఓ శాంతారావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో శనివారం లక్ష్మీపురం పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎఫ్ ఎల్ ఎన్ బాలమేళా కార్యక్రమంలో ఆళ్లపల్లి కాంప్లెక్స్ పరిధిలో గల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ బాలమేళా కార్యక్రమంలో పాల్గొన్నారని . ఎఫ్ ఎల్ ఎన్ బాలమేళా గత వారం రోజులు ముందునుండే అసిస్టెంట్ సెక్రటరీ ఇస్లావత్ అధిరాం ఆర్పీలు శ్రీనివాసరావు మోహన్ బాబు పాఠశాలలను సందర్శించి విద్యార్థుల యొక్క ప్రమాణాలను పరిశీలించి పరిశీలించి గ్రేడులుగా విభజించామని ఈ సందర్భంగా నే ఈరోజు ఈ బాలమేళా కార్యక్రమాన్ని చాలా ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఎఫ్ ఎల్ ఎన్ బాలమేళా కార్యక్రమంలో ప్రాజెక్టు పనుల ద్వారానే విద్యార్థులు దాగి ఉన్నటువంటి నైపుణ్యాన్ని జ్ఞానాన్ని వెలికి తీయాలంటే వారికి పరీక్షల నిర్వహణ అవసరమని అన్నారు. విద్యార్థులు అందరూ చదువుపై దృష్టి పెట్టి పై స్థాయికి వెళ్లాలని అందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని విద్యార్థులు తల్లిదండ్రులు సహకారం కూడా ఉండాలని అన్నారు. ఆళ్లపల్లి రామంజి గూడెం పాతూరు లక్ష్మీపురం వలసల పాఠశాలలో విద్యార్థులు ప్రతిభ చూపించారని విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసేందుకు న్యాయ నిర్ణీతలగా మైలారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు అగ్గి రామకృష్ణ పూనెం సమ్మక్క ఏర్పాటు చేశామని ఆ పాఠశాలల యొక్క విద్యార్థుల యొక్క నైపుణ్యాన్ని జ్ఞానాన్ని ప్రతిభను బయటకు తీశారని వారు అన్నారు. ఈ ఎఫ్ ఎల్ ఎన్ బాలమేళ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించెందుకు అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ఘనంగా నిర్వహించాలని వారన్నారు.





# మతోన్మాద, కార్పొరేట్ శక్తులపై పోరు ఆగదు




ఎర్రుపాలెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మతోన్మాద, కార్పొరేట్ శక్తులపై పోరు ఆగదని సీపీఎం డివిజన్ నాయకులు పాపినేని రాంనర్సయ్య స్పష్టం చేశారు. శనివారం కామ్రేడ్ రామిశెట్టి పుల్లయ్య భవనంలో పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ అధ్యక్షతన రాజకీయ సమీక్ష నివేదిక ముసాయిదా రాజకీయ తీర్మానం డాక్యుమెంట్స్ పై సెమినార్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీపీఎం 24వ అఖిలభారత మహాసభలు తమిళనాడులోని మధురైలో ఏప్రిల్ 2నుంచి 6వతేదీ వరకు జరుగుతాయని, పార్టీ భవిష్యత్ రాజకీయ ఎత్తుగడల పంథాను పార్టీ సెంట్రల్ కమిటీ ఆమోదించి పార్టీ సభ్యులు చర్చకు పంపించటం జరుగుతుందని వివరించారు. దేశంలో ప్రస్తుతం హిందుత్వ, కార్పొరేట్ శక్తుల ప్రతినిధిగా మోడీ సర్కార్ ఉందని తెలిపారు. గత పదేళ్లగా దేశంలోని అధికారాన్ని స్వతంత్ర సంస్థలను ఉపయోగించి తన ఎజెండాను అమలుచేస్తుందని విమర్శించారు. ఆ ఎజెండాలో హిందూ రాష్ట్ర నిర్మాణానికి హిందుత్వానికి ముందుకు తీసుకురావడం, కార్పొరేట్ అనుకూల నయా ఉదారవాద విధానాల అమలు రెండు అంశాలని పేర్కొన్నారు. జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య మాట్లాడుతూ హిందుత్వ, కార్పొరేట్ బంధంతో మిళితమైన కేంద్ర సర్కార్‌కు వ్యతిరేకంగా ఎలా ఉద్యమించాలనే దానిపై పార్టీ అఖిలభారత కమిటీ ప్రధానంగా దృష్టి పెడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గామాసు జోగయ్య, నల్లబోతు హన్మంతరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, దూదిగం బసవయ్య, నాగులవంచ వెంకట్రామయ్య, పసాల జార్జి టెన్సన్, గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు, నాగేశ్వరరావు, గొర్రాజు రాములు, తాళ్లూరి వెంకటనారాయణ, సుబ్బారెడ్డి, అనుమోలు కోటేశ్వరరావు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఘనంగా వేంకటేశ్వరస్వామికి పూజలు



ఎర్రుపాలెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: తెలంగాణ తిరుపతిగా ప్రసిద్దిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున స్వామివారికి సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా



అర్చకులు స్వామివారికి పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉదయం ఏడుగంటల నుంచి భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. జమలాపురం గ్రామంతోపాటు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పలువురు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి పల్లకి సేవగా మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ గిరిప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్ ఈ.కృష్ణప్రసాద్, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పర్యవేక్షించిన అధికారులు

## సెగ్మెంట్లో వినియోగించుకోనున్న 307 మంది టీచర్లు



మధిర ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఈనెల 27న జరగనున్న ఖమ్మం వరంగల్ నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లను శనివారం అధికారులు పర్యవేక్షించారు. మధిర పట్టణంలోని టివిఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లలో మౌలిక ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు ఇటువంటి అంతరాయాలు లేకుండా పోలింగ్ సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నట్లు మధిర పట్టణ ఎస్సై ట్రైనీ ఐపిఎస్ రిత్విక్ సాయి, సీఐ డీ మధు, తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు తెలిపారు. ఇదిలా ఉండగా, మధిర పట్టణంలో ఉన్న పోలింగ్ బూత్ లో 203 మంది ఓటు హక్కు కలిగి ఉండగా, బోనకల్ లో 30 మంది ఎరుపాలెంలో 62 మంది ముదిగొండ చింతకాని మండలాల్లో మరో 50 మంది తమ తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 4400 ఉపాధ్యాయ ఓట్లలో అత్యధికంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోనే 2400 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఆ తర్వాత సత్తుపల్లి కేంద్రంలో 270 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. పూర్తి స్థాయిలో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరిని ఓటు వేసేలా ఉపాధ్యాయ సంఘాలు విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తుండగా, సాలిడ్ ఓట్లుగా ఉన్న ఆయా సంఘాల ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంది.

## నేడు 5నుంచి 9వతరగతి వరకు ప్రవేశానికి కామన్ ఎంట్రెన్స్ పరీక్ష

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: 5,9వతరగతి వరకు ప్రవేశ పరీక్షలకు ప్రభుత్వం నిర్వహించే కామన్ ఎంట్రెన్స్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ చావా జ్యోతి తెలిపారు. ఈనెల 23వతేదీ ఆదివారం 5నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలకు ప్రభుత్వం నిర్వహించనున్న కామన్ ఎంట్రెన్స్ టెస్టు ఎర్రుపాలెంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించటం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష ప్యాడ్, హాల్‌టిక్కెట్, బ్లూ లేక బ్లాక్ పెన్ను, ఆధార్‌కార్డు తమ వెంట తీసుకొని ఉదయం 9గంటలకల్లా పరీక్షా కేంద్రానికి రావాలని సూచించారు.

## సామినేని కి ఫోన్లో డిప్యూటీ సీఎం భట్టి పరామర్శ

ముదిగొండ ప్రభాతవార్త



ముదిగొండ మండలం మేడేపల్లి లో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి(62) అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం మధిర ఎమ్మెల్యే భట్టి విక్రమార్క హరిప్రసాద్ కు ఫోన్ చేసి మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని పరామర్శించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఫోన్లో పరామర్శించగా, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ రావు, మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ డిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సిపిఐ జిల్లా కార్యదర్శి భాగం హేమంతరావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, సిపిఎం మండల కార్యదర్శి భట్టు పురుషోత్తం, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షులు గడ్డం వెంకట్ గౌడ్, జిల్లా నాయకులు పోట్ల వెంకటప్రసాద్,సిపిఎం జిల్లా నాయకులు బండి రమేష్, పద్మ వారినివాసంలో ఆమె భౌతిక ఆయనకి పూలు వేసి నివాళులర్పించారు. అకాల మరణం చెందిన సామినేని నాగమణి నేత్రాలను కుటుంబ సభ్యులు ఖమ్మం నేత్రనిధికి దానం చేశారు.

## వేసవి లో త్రాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికల అవగాహన సమావేశం



బోనకల్, ప్రభాతవార్త : మండల పరిధిలో గల అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులకు మరియు ఈ.జి.ఎస్ సిబ్బందికి సమీక్షా సమావేశం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించనైనది. ఈ సమావేశమునందు నర్సరీల నిర్వహణ, ఈజిఎస్ పనులు నిర్వహణకు కూలీలకు వడ దెబ్బ తగలకుండా తగు సదుపాయములు కల్పించుట, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకొనుటకు అవగాహన మరియు శానిటేషన్ పనులు నిర్వహణ, త్రాగునీటి ఎద్దడి రాకుండా వేసవిలో అన్ని జి.పి లలో ముందస్తు ప్రణాళికలు తయారు చేయుట, స్వచ్ఛమైన త్రాగు నీరు సరఫరా చేయుట కొరకు ప్రతి రోజూ క్లోరినేషన్ చేసిన నీటిని ప్రజలకు అందించుట, మొదలగు విషయములపై చర్చించి కార్యదర్శులకు, ఈజీఎస్ సిబ్బందికి పలు సూచనలు జారీ చేయనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి, ఎంపీఓ వీవిఎస్ శాస్త్రి , ఆర్డబ్ల్యూ డి ఇ శ్రీనివాసరావు , మిషన్ భగీరథ ఏఈఈ, ఏపీవో కృష్ణకుమారి లు పాల్గొన్నారు.

## పింగిళి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించండి



ఎర్రుపాలెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పీఆర్టీయూ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.మదన్‌మోహన్‌రెడ్డి, ఎం.బాబూరావులు ప్రచారంలో కరపత్రాలు పంచుతూ డోర్‌టుడోర్ క్యాంపెయిన్ నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు జె.గురునాథరెడ్డి, వి.నాగరాజు, బాలకృష్ణ, సీతాకుమారి, టి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రతిభకు పదును ...!

**-నేడు (ఆదివారం) ప్రతిభ ప్రోత్సాహక పరీక్ష**
**-హాజరుకానున్న 335 మంది టెన్త్ గిరిబిడ్డలు**
**-ఓఎంఆర్ విధానంలో ఆన్సర్ షీట్**
**-పరీక్షలో టాపర్స్ కు ప్రత్యేక ప్రోత్సాహకాలు**
**-పిఓ రాహుల్ వినూత్న ప్రయోగం**

భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాల పెంపుదలకు రకరకాల ప్రయోగాలు చేస్తున్న భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఐఏఎస్ మరో నూతన విధానానికి శ్రీకారం చుట్టారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో టెన్త్ చదువుతున్న గిరిజన బాల,బాలికలను విద్యలో మరింత ప్రోత్సహించి వారిని ఉన్నత రంగాల వైపు నడిపించేందుకు ఐటిడిఏ పిఓ ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష నిర్వహిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 55 ఆశ్రమ పాఠశాలలు,12 గిరిజన గురుకులాలకు చెందిన 335 మంది టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులు ఆదివారం నిర్వహిస్తున్న ఈ ప్రతిభా ప్రోత్సాహక పరీక్షకు హాజరవుతున్నారు. ఇందుకోసం ఏజిహెచ్ఎస్ భద్రాచలం, ఏహెచ్ఎస్ పాల్వంచ, ఏజిహెచ్ఎస్ అంకంపాలెం, ఏ హెచ్ ఎస్ బుజ్జి గూడెం, ఏజీహెచ్ఎస్ ఖమ్మం తదితర ఐదు పరీక్ష కేంద్రాల్లో ప్రతిభా ప్రోత్సాహక పరీక్షను నిర్వహిస్తున్నారు. 150 మార్కులకు ఈ పరీక్ష ఉంటుంది. ఆరు సబ్జెక్టులలో ప్రతి సబ్జెక్టుకు 25 మార్కులు కేటాయిస్తున్నారు. ఆబ్జెక్టివ్ తరహాలో పరీక్ష విధానంలో ఓఎంఆర్ షీట్ లలో ఆన్సర్లు బబ్లింగ్ చేయాల్సి ఉంటుంది.

**-ఐటీడీఏ పీవో రాహుల్ మరో వినూత్న ప్రయోగం**

భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ ఇప్పటికే గిరిజన విద్యా సంస్థల్లో అనేక ప్రయోగాత్మక విద్యాసంవత్సరాలను చేపట్టారు.ఇవన్నీ దాదాపు సత్ఫలితాలను ఇచ్చాయని చెప్పవచ్చు. విద్య అభ్యసన ప్రక్రియలో ఉద్దీపనం,పుస్తకం బాల బాలికలకు అందుబాటులో తెచ్చి విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేశారు.తెలుగు భాష, మాతృభాషపై పట్టు సాధించేందుకు అనేక టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. తాజాగా కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం ద్వారా పిల్లల విద్యా పరిణితి, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించే పనికి పూనుకున్న విషయం విధితమే. ఈ క్రమంలో మరో వినూత్న ప్రయోగానికి వివో రాహుల్ శ్రీకారం చుట్టి గిరిజన విద్యా సంస్థల్లో టెన్త్ లో టాపర్స్ కు ఐటీడీఏ అండగా నిలిచే అంశాన్ని తెరపైకి తెచ్చారు. ఇందుకోసం పిఓ రాహుల్ కసరత్తులు



చేశారు. పదవ తరగతి చదువుతున్న బాలబాలికలకు పరీక్ష పెట్టి వారిలో మెరుగైన పిల్లలను ప్రతి పాఠశాలకు ఐదుగురు చొప్పున ఎంపిక చేసి వారికి ప్రత్యేక తర్ఫీదు ఇప్పించారు. ఆశ్రమ పాఠశాలలు,గిరిజన గురుకులాల్లో 335 మంది బాలబాలికలను ఎంపిక చేసి ప్రతిభ ప్రోత్సాహక పరీక్షల్లో టాపర్స్ ను గుర్తించి వారికి ప్రత్యేక ప్రోత్సాహకం అందజేసేందుకు పిఓ ప్లాన్ చేశారు. టెన్త్ తర్వాత పై చదువులోకి వారికి అండగా నిలవడమే కాకుండా కార్పొరేట్ కాలేజీల్లో సీట్లు ఇప్పించి వారిని మరింత ప్రోత్సహించేందుకు చర్యలు చేపడుతున్నారు. వీరికి ప్రత్యేక నగదు పురస్కారం, స్టడీ మెటీరియల్స్ కూడా అందించనున్నారు. వారు లక్ష్యాలను సాధించేంతవరకు ఐటీడీఏ అండగా నిలిచేలా పిఓ రాహుల్ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇటువంటి ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష భద్రాచలం ఐటిడిఏ చరిత్రలో ఇదే మొదటిది కావడం గమనార్హం. గిరి బిడ్డల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్న ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ ని ప్రత్యేకంగా అభినందించాల్సిందే.

# వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన న్యాయమూర్తి శివనాయక్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని మానవ సేవ వాలంటరీ ఆర్గనైజేషన్ వృద్ధుల ఆశ్రయమాన్ని భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి వి.శివ నాయక్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వయస్సులో ముసలివారు పసిపిల్లలతో సమానమని వారిని ఇలా అనాధాశ్రమాలు వృద్ధాశ్రమాలలో వదిలేయడం పిల్లలు ఒకసారి గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. ఈ ముసలితనంలో మీ పిల్లలు మిమ్మల్ని బలవంతంగా ఈ అనాధ ఆశ్రమంలో ఉంచినట్లయితే మీరు మాకు చెప్పుకున్నయగల వారిని పిలిపించి మీకు న్యాయం చేస్తామని వృద్ధులకు తెలియజేశారు.ఆశ్రమాన్ని నడుపుతున్న సరోజినీ,ఆమె కుటుంబాన్ని ఈ సందర్భంగా అభినందించారు. వృద్ధులకు ఫ్రూట్ జ్యూస్‌లు, తినుబండరములు పంచి పెట్టారు. న్యాయమూర్తి వెంట సీనియర్ లాయర్ ఎం.వి. రమణ రావు, సి.హెచ్.అంబేద్కర్, పేరాల వెంకటేశ్వర్లు, బండారు రమేష్, సంతోష్, సాధన పల్లి సతీష్ ,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# 10వ తరగతి గిరిజన విద్యార్థులందరూ నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

**-విద్యార్థులకు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించాలి**
**-డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ**

భద్రాచలం, ప్రభాతవార్త :

ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో పదవ తరగతి చదువు తున్న విద్యార్థినీ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో ప్రతి పాఠశాల నుండి 10/10 రిజల్ట్ వచ్చేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులతో పాటు సబ్జెక్టు టీచర్లు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. శనివారం నాడు భద్రాచలంలోని బీఈడీ కళాశాలలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 10 పదవ తరగతి ఫలితాల సాధన కొరకు సబ్జెక్ట్ టీచర్లతో నిర్వహించిన రెండు రోజుల సమీక్ష సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ఆదేశాల



మేరకు ఆమె పాల్గొని పదవ తరగతిలో 10/10 రిజల్ట్ రావడానికి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు10వ తరగతిలో రిజల్ట్ 91 సాధించామని, ఈ సంవత్సరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ 10/10 రిజల్ట్ వచ్చేలా చూడాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు 10/10 గ్రేడ్ సాధించుటకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, దీని ప్రకారం ప్రతి పాఠశాలలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం




తప్పనిసరిగా టీచర్లు ప్రత్యేక బాధ్యతలు తీసుకొని స్టడీ అవర్స్ నిర్వహించాలని, సీ గ్రేడ్, డీ గ్రేడ్ వెనుకబడ్డ పిల్లలకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100 రిజల్ట్ సాధించి రాష్ట్రస్థాయిలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల కంటే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు పదవ తరగతి పరీక్షలలో 10/10 రిజల్ట్ సాధించి ప్రథమ స్థానంలో నిలిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీరు నాయక్, ఏటీడీవో అశోక్ కుమార్ మరియు సబ్జెక్ట్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కళాశాల ఫేర్వెల్ డే వేడుకలు

బూర్గంపహాడ్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి. చిన్నా అధ్యక్షతన శనివారం ఫేర్వెల్ డే ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ జక్కం లోకేష్ విశిష్ట అతిథిగా జి హెచ్ ఎస్ హెడ్మాస్టర్ రవిలా దేవి, జి హెచ్ ఎస్ గర్ల్స్ హెచ్ఎం బి.వి వెంకటేశ్వర్లు,జిహెచ్ఎస్ బంజర హెచ్ఎం ఆదినారాయణ, మోహన్ హాజరై విద్యార్థులకు పలు సూచన చేశారు,.ప్రిన్సిపాల్ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదివి మంచి మార్కులతో పాస్ అయి కళాశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆదర్శవంతంగా ఉంటూ అందరి మనల్ని పొందుతూ పై చదువులకు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు.సీనియర్ అధ్యాపకులు సిహెచ్ నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మనం ధనానికి పేదవాళ్ళం గానీ విద్యకు పేదవాళ్లం కాదని ఎన్నటికీ తరగని గని విద్య అని చక్కగా విద్యను అభ్యసించి మీ తల్లిదండ్రులకు మీకు విద్య నేర్పిన కళాశాల అధ్యాపకులకు మంచి పేరు తేవాలని పలు సూచన చేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




# పురాతన భవనం కూల్చివేతకు సిఫార్సు

**-160 సంవత్సరాల చరిత్ర కలిగిన భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో దిద్దుబాటు చర్యలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో 160 సంవత్సరాల క్రితం నిర్మించిన పురాతన భవనం కోట్లవారికోట శిథిలావస్థకు చేరింది. ఆ భవనం చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఆ శిథిలావస్థ భవనంపై మండల అధికారులకు చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి చేశారు. దీంతో



దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్ కోట్లవారికోట భవనాన్ని పరిశీలించి ఆర్ అండ్ బీ అదికారులకు ఆ భవన స్థితిగతులపై పరిశీలించి చర్యలు తీసుకోవాలంటూ ఆర్అండ్ బీ అధికారులకు లేఖ రాసారు. దీంతో స్పందించిన ఆర్ అండ్ బీ శాఖ భద్రాచలం డివిజనల్ ఈఈ అట్టి భవనాన్ని కూల్చివేయుటకు సిఫార్సు చేశారు. శనివారం ఆర్ అండ్ బీ డీఈ హరిలాల్, అధికారులు అట్టి భవనాన్ని పరిశీలించారు. చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టనున్నారు.



# పోలీసుల కూంబింగ్ ..భారీగా ఆయుధాలు స్వాధీనం

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మావోయిస్టుల డంప్ బయటపడింది. చింతగుఫా పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్రాజ్‌గూడెం గ్రామ సమీపంలోని చింతవాగు నది వద్ద భద్రత బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో భారీగా ఆయుధాలు లభించినట్లు భద్రత బలగాలు తెలిపాయి. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా ఇటీవల భద్రత బలగాలు ఛత్తీస్‌గఢ్ అడవుల్లో కూంబింగ్‌ను ముమ్మరం చేశాయి.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# ఘనంగా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి

## చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి మోలానా అబుల్ కలాం ఆజాద్ 67 వ వర్ధంతి వేడుకలు, ఘనంగా జరిగాయి. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో , భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి వర్యులు మోలానా అబుల్ కలాం ఆజాద్ 67 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట మోలానా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆజాద్ ఈ దేశం కోసం చేసిన సేవలు, స్వాతంత్రం కోసం చేసిన త్యాగాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మోలానా అబుల్ కలాం ఆజాద్ అసలు పేరు "మొహియుద్దీన్ అహ్మద్" అబుల్ కలాం అనేది వారి బిరుదుఅని, ఆజాద్ వారి కులం పేరని , వారి పేరు మోలానా అబుల్



కలాం ఆజాద్ గా మారిందని , వారు స్వాతంత్ర్య పోరాట వీరులలో ఒకరని, బహుభాషా పండితులని , వారు విద్యాశాఖా మాత్యులుగా 11 సంవత్సరములు పని చేశారని, వారు విద్యాభివృద్ధికి చేసిన సేవలు మరువరానివని అన్నారు . వారు చూపిన బాటలో పయనించడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా , ఓ బి సి సెల్ ఉపాద్యక్షులు గజ్జి సూర్యనారాయణ, బోయిన వేణు, కార్పొరేటర్లు పల్లెబోయిన భారతిచంద్రం, మదూరి ప్రసాద్, చామకూరి వెంకటనారాయన,నగర ఓ బి సి ,ఐ ఎన్ టి యు సి ,ఎస్సీ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, దేవత్ శంకర్ నాయక్, ఫజల్, జహీర్ భాయ్, సంపటం నరసింహరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీకుమార్, భూక్యా సురేష్ నాయక్, గడ్డం వెంకటయ్య, పర్వత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,ఆత్మ కమిటీ డైరెక్టర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, బండి నాగేశ్వరరావు, కిలారి వెంకటరమణ,పుల్లారావు, పాషా, మొహిద్దిన్, యాస శ్రీశైలం, కలిమెల భద్రయ్య, ఉరుకొండ చంద్రిక, భవాని, లక్ష్మి, చల్లా ప్రతిభారెడ్డి, రమాదేవి, జ్యోతి, మదూరి సైదారావు, ఫరీద్ ఖాద్రి, నారపోగు సుదర్శన్,బొమ్మ ఉదయ్, జాని, బచ్చలికూరి నాగరాజు, చారి తదితర నాయకులు పాల్గొన్నారు.

# దేవుని భూములు బడాబాబులకు నైవేద్యం

## ఉమ్మడి జిల్లాలో కోట్ల విలువైన 1984 ఎకరాలు కబ్జా

## నిధులు లేక దేవుళ్లకు దూపదీప నైవేద్యం కరువు

## నిమ్మకు నీరెత్తిన ప్రభుత్వం

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

దేవుని భూములు బడాబాబులకు నైవేద్యంగా మారాయి. అత్యంత విలువైన భూములు దేవుళ్ల పేరుతో ఉన్నప్పటికి వాటికి ఆలన పాలన పట్టించుకొనే నాధుడు కరువవ్వడంతో బడాబాబుల కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. ఫలితంగా దేవాలయాల్లోని దేవుళ్లకు దూపదీప నైవేద్యం పెట్టడానికి నిధులేమితో సతమతమవుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో 1984ఎకరాల భూమి కోట్లాది విలువైన భూమి కబ్జాకు గురైనట్లు దేవాదాయ శాఖ లెక్కల ప్రకారం తెలుస్తున్నప్పటికి వాళ్ల చెర నుంచి ఆ భూములకు విముక్తి కలిగించే నాధుడు కరువయ్యారు. ఫలితంగా దేవుళ్లే మా భూములకు రక్షణ కల్పించండండి భక్తుల ముందు మొరపెట్టుకొనే స్థితి జిల్లాలో నెలకొంది. కోట్లాది విలువైన భూమి స్వార్ధపరుల చేతుల్లో చిక్కడం దేవుళ్ల భూములకు రక్షణ కల్పించాల్సిన దేవాదాయ అధికారులు చేతులెత్తయడంతో కబ్జాదారులు దేవునికే శఠగోపం పెడుతున్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దేవుడు మాన్యాలు ఆస్తులను పరిరక్షించే నాధులే కరువయ్యారు. ఆలయాల భూములు అన్యాక్రాంతం అవుతున్నప్పటికి కబ్జాదారులు రాజకీయ పలుకుబడితో ఉన్నతాధికారులు సైతం నిమ్మకు ఉండిపోతున్నారు. దేవాలయ భూములను కొంత మంది అధికారులు కారుచౌకగా లీజులకు ఇచ్చి జేబులు నింపుకుంటున్నారనే వాదన బలంగా వినిపిస్తోంది. దాంతో పాటు లీజుకు ఇచ్చిన దేవాలయ భూములు సముదాయల వివరాలు సైతం పూర్తిస్థాయిలో ఆ శాఖ వద్ద లేకపోవడం గమనార్హం. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల పరిధిలోని



225 దేవాలయ ఆధీనంలో 15వేల ఎకరాల విలువైన భూములు ఉన్నాయి. వీటిలో అతి తక్కువ కౌలుకు 9575 ఎకరాలను లీజుల పేరుతో ఆస్వాములకు ఇచ్చి కొందరు అధికారులు పబ్బం గడుపుతున్నారు. వీటి ద్వారా 3కోట్ల ఆదాయం రావాల్సి ఉండగా కేవలం 1.75కోట్ల ఆదాయం మాత్రమే సమకూరుతోంది. 1597 ఎకరాల భూమి అర్చకుల ఆధ్వర్యంలో ఉండగా 1137 ఎకరాల భూములు పహణీలో చూపిస్తున్నారు. ఉభయ జిల్లాలో దేవాదాయ శాఖకు చెందిన 1984 ఎకరాల భూములు కబ్జా కోరల్లో చిక్కుకున్నట్లు గుర్తించిన అధికారులు వాటిని వారి కొరల నుంచి విడిపించే నాధుడు కరువయ్యారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూముల ధరలు భారీగా పెరిగాయి. ఎకరం భూమి లక్షల్లో ధర పలుకుతోంది. అందుకే కబ్జా దారుల కళ్లు దేవాలయాల భూములపై పడి స్వాహా చేస్తున్నారు. కబ్జాకు గురైన భూముల్లో ఖమ్మం జిల్లా పరిధిలో 833 ఎకరాలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో 1151 ఎకరాల భూములు ఉన్నట్లు అధికారుల లెక్కలు చెప్పుతున్నాయి. తమ సొంత భూములు అడుగు జరిగిన ఊర్కోని కొందరు అధికారులు వేలాది రూపాయలు జీతాలు పొందుతూ దేవుని భూములు మాత్రం కబ్జా దారులు అక్రమిస్తుంటే అండగా నిలవడంతో ఈ పరిస్థితి నెలకొందని భక్తులు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో దేవాదాయ శాఖ కార్యాలయాలు ఉన్నప్పటికి కబ్జాకు గురవుతున్న భూములను అక్రమ దారుల నుండి కాపాడలేకపోతున్నారు.

**– జియో ట్యాపింగ్ ద్వారా కబ్జాదారులకు అడ్డుకట్ట –**

దేవాలయ భూములకు సర్వే నెంబర్ ఆధారంగా జియో ట్యాపింగ్ చేయడం వల్ల మాత్రమే కబ్జాకు గురి కాకుండా అడ్డుకట్ట వేసే అవకాశం ఉంది. దేవాలయ వివరాలు ఆ దేవాలయాలకు ఏఏ పట్టణాల్లో ఎంత భూమి ఏ సర్వే నెంబర్‌లో ఉందనే ఆధారాలను జియో ట్యాపింగ్ ద్వారా స్థలాల వివరాలను రిజిస్ట్రేషన్ శాఖకు అనుసంధానం చేయడం వల్ల మాత్రమే దేవాలయాల భూములకు విముక్తి లభిస్తుందని సాంకేతిక నిపుణులు వెల్లడిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో దేవాలయ భూములను బై నెంబర్ల ద్వారా రిజిస్ట్రేషన్లు సైతం కబ్జాదారులు చేయించుకున్నారు. వీటికి రక్షణ కల్పించాలంటే జియో ట్యాపింగ్ పూర్తి చేయడంతో పాటు ప్రత్యేక యాప్‌ను సైతం ఏర్పాటు చేసి దేవాలయాల వారిగా నిక్షిప్తం చేయడం వల్ల మాత్రమే నిరోధించవచ్చని భక్తులు పేర్కొంటున్నారు. దాంతో పాటు ఆయా దేవాలయ భూములకు శాటిలైట్ సర్వే ద్వారా ఎక్కడకి అక్కడ హద్దులు ఏర్పాటు చేయడం ద్వారానే దేవుని భూములకు రక్షణ కవచం ఏర్పడుతుంది.



# 3లక్షల తెంబ మొక్కలు కల్లింగ్ చేయండి

## ఈ మొక్కలు తెప్పించిన బాధ్యులను సస్పెండ్ చేయాలి

## రైతు సంఘం నేతలు డిమాండ్

**సత్తుపల్లి ఫిబ్రవరి 22 ప్రభాత్‌వార్త**

సత్తుపల్లి మండలం రేగళ్లపాడు నర్సరీలో ఆయిల్ పేడ్ ఆధ్వర్యంలో తెప్పించిన తెంబ 3 లక్షల వెరైటీ మొక్కలను కల్లింగు చేసి ఈ మొక్కలు తెప్పించటానికి కార కులైన బాధ్యులందరినీ సస్పెండ్ చేయాలని అశ్వరావుపేట ఆయిల్ పేడ్ గ్రోయర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు తుంబూరు మహేశ్వర్ రెడ్డి కొక్కెర పాటి పుల్లయ్యలు డిమాండ్ చేశారు. సత్తుపల్లి మండలం రేగళ్లపాడు గ్రామంలో ఆయిల్ పెట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పామాయిల్ నర్సరీని శనివారం వారు పరిశీ లించి విలేకరులతో పై విధంగా అన్నారు. విదేశాల నుంచి మూడు లక్షల తెంబ మొక్కలు తెప్పించిన మొక్కలు మొత్తాన్ని కల్లింగ్ చేసి ఏ ఒక్క మొక్క కూడా రైతుకు ఇవ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అదే విధంగా ఈ బ్యాచ్ మొక్కలు తెప్పించుటకు బాధ్యులైనటువంటి వారందరినీ సస్పెండ్ చేయించి కోస్టారికా కంపెనీ నుండి నష్ట పరిహారం వసూలు చేయాలని మహేశ్వర్ రెడ్డి పుల్లయ్య డిమాండ్ చేశారు. ఆయిల్ హెడ్ ఆదికారుల మాటలు నమ్మి గతంలో మొక్కలు నాటి నష్టపోయిన రైతులందరికీ కూడా నష్టపరిహారం ఇ వ్వాల ని, ఆయిల్ పెడ్ ఆధ్వర్యంలో ఉన్న అన్ని నర్సరీలను పూర్తిగా ఆడిట్ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రైతు విత్తనాల షాపులో గాని ఏ ఎరు వులు షాపులో గాని ఏది కొన్న బ్యాచ్ నెంబరు అన్ని బిల్ మీద నమోదు చేస్తారు. విత్తనాలు కొన్నప్పుడు రైతుకు ఆధారం ఆ బిల్లు మాత్రమే. అలాగే ప్రతి డెలివరీ వోచర్ పై ఇవి రాస్తే మొక్కలు తేడా అని తేలితే ఈజీగా గుర్తించవచ్చని అధికారులు దీనినీ పాటించాలని వారు కోరారు. అదేవిధంగాఐఐఓపిఆర్ గైడ్లైన్స్ ప్రకారం ప్రతి బ్యాచ్ నుండి మొక్కలు అక్కడికి పరిశోధన నిమిత్తం పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను మహేశ్వర్ రెడ్డి పుల్లయ్య చక్రధర్ రెడ్డి కోరారు.

## ప్రతిరైతు డిజిటల్ సర్వేకు సహకరించాలి

### - మణుగూరు ఏఈవో లక్ష్మణరావు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22 :

ప్రతిఒక్కరైతు తను సాగుచేసిన పంటను డిజిటల్ సర్వేచేసేందుకు సహకరించాలని మణుగూరు వ్యవసాయశాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలంలోని నేరెళ్లచెరువు కింద డిజిటల్ క్రాప్‌సర్వేను నిర్వహించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ.. ప్రతిఒక్క రైతు పంటసాగు వివరాలు సేకరించేందుకు డిజిటల్ సర్వే చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను కలిసిన ఆదివాసీ సంఘాల రాష్ట్ర నేతలు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22 :

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను హైదరాబాద్‌లోని తార్నాక నందు ఆదివాసీ సంఘాల రాష్ట్ర నాయకులు శనివారం కలిశారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణ, ఏజెన్సీలో 100శాతం రిజర్వేషన్ల సాధనకై ప్రత్యేకంగా చర్చలు జరిపారు. తక్షణమే కాంగ్రెస్‌ప్రభుత్వం వందశాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఇచ్చేవిధంగా కృషిచేయాలని, పెండింగ్‌లో ఉన్న పోడుభూములకు పట్టాలు మంజూరుచేయాలని, వివాదంలో ఉన్న ఏజెన్సీలోని మణుగూరు, పాల్వంచ, మందమర్రి గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని, ఇసుక పాలసీలో పూర్తిగా పీసా చట్టం ప్రకారం ఆదివాసీలకే అవకాశం కల్పించాలని, మణుగూరు బీటీపీఎస్ వలన భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని, ఐటీడీఏలకు పాలకమండలి సమావేశాలు ఏర్పాటుచేయాలని కోరినట్లు ఆదివాసీ సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఐకాస రాష్ట్రకన్వీనర్ వాసం రామకృష్ణ, తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలెం కోసం, ఎన్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్యాయి ఉషాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు అర్థమయ్యేవిధంగా భోదించాలి

### - అదనపు తరగతిగదులు త్వరగా పూర్తిచేయాలి

### - భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22 :

విద్యార్థులకు అర్థమయ్యే విధంగా భోదన చేయాలని, పిల్లలకు ఉద్దీపకముల ద్వారా నైపుణ్యాలు పెంచాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు గిరిజన సంక్షేమశాఖ బాలికల ఉన్నతపాఠశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న అదనపు గదుల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు అన్నిరకాల మౌళికవసతులు కల్పించడానికి గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమపాఠశాలలో నిర్మాణం చేపడుతున్న అదనపు తరగతి గదులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ప్రత్యేకంగా అదనపు తరగతి గదుల నిర్మాణంపై ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. రూ.1.80లక్షల వ్యయంతో చేపడుతున్న 12తరగతి గదులను అన్నిహంగులతో 6నెలల్లో నిర్మాణం పూర్తిచేయాలని అన్నారు. మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో నిర్మిస్తున్న కౌన్సిలింగ్‌హాలులో ఒకనెలలో పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్‌వెల్ఫేర్ చంద్రశేఖర్, డీఈ మధుకర్, ఏఈలు ప్రసాద్, యోగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద ప్రజలకు అండగా ఎర్రజెండా పార్టీ

### - హక్కుల కోసం నిరంతరం పోరాటం

### - కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22 :




నిరుపేద ప్రజలకు అండగా ఎర్రజెండా పార్టీ ఉంటుందని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం చిక్కుడుగుంట గ్రామంలో కామ్రేడ్ మైసా కొండయ్యభవనంలో అమరవీరుల స్మారక సంస్మరణ పైలాన్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. అన్నివర్గాల ప్రజల కోసం, వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం రాకముందే కమ్యూనిస్టుపార్టీ అంటరానితనం నిర్మూలించాలని, సమానత్వం రావాలని, భూసంస్కరణలు కొనసాగించాలని, దున్నేవారికే భూమికావాలనే నినాదంతో అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. అధికారంలో ఉన్నాలేకున్నా పేదప్రజల కోసం నిరంతరం పరితపించేపార్టీ ఎర్రజెండా అని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బి.అయోధ్యాచారి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా, బీటీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రావుల మురళీ, రాష్ట్రకార్యదర్శి దుగ్గిరాల సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, సాయిబాబా, దుర్గ్యాల సుధాకర్, ముక్కు నర్సా రెడ్డి, పత్తిపాటి నాగేశ్వరరావు, సర్వర్, సోందె కుటుంబరావు, కామిశెట్టి రామారావు, మనోహరాచారి, పద్మనాభరాజు, మేడా సత్యం, రాయల భిక్షం, జీవీ, ఎడారి రమేష్, లక్ష్మయ్య, బాడిశ సతీష్, సమ్మక్క, నిర్మల, సుజాత, తోట రమేష్, పులిగల రమేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పాయం

పినపాక ప్రభాత వార్త, ఫిబ్రవరి 22:

మండల కేంద్రం పినపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొగ్గల నాగేశ్వరావు తండ్రి గొగ్గల రామయ్య అనారోగ్య కారణంతో శనివారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ నాగేశ్వరావును పరామర్శించి గొగ్గల రామయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ భార్య బొడ్డు నాగమణి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి నాగమణి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కస్తూరి లింగయ్య,యువజన నాయకులు కోర్స ఆనంద్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## పొలిటికల్ గేమ్ ఆడుతున్నారు

### - ఇచ్చినహామీలు అమలుచేసే పరిస్థితిలో ప్రభుత్వం లేదు

### - పినపాకలో అభివృద్ధి వెనక్కుపోయింది

### - మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22 :




ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేసే పరిస్థితిలో రాష్ట్రప్రభుత్వంలేదని, కులాలపేరుతో పొలిటికల్ గేమ్ ఆడుతుందని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయం తెలంగాణభవన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జీతాలిచ్చే పరిస్థితుల్లో కూడా రాష్ట్రప్రభుత్వం లేదని అన్నారు. రాష్ట్రం అన్నిరంగాల్లో కుదేలైపోయిందని, పదిహేను నెలల్లో ఇచ్చిన ఆరుగ్యారెంటీలు 420హామీలను అమలుచేయలేక పోయిందన్నారు. రాష్ట్రంపై సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాంటి అవగాహన లేదని, ఆచరణకు సాధ్యంకాని హామీలిచ్చి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారన్నారు. ఇచ్చినహామీలు గాలికివదిలేసి రోజుకోకొత్తడ్రామా ఆడుతున్నారన్నారు. పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా వెనక్కి వెళ్లిపోయిందన్నారు. ఇప్పటివరకు కొత్తపనులు ఒక్కటి కూడా మొదలుపెట్టలేదని, అప్పుడు మంజూరైన అన్ని అభివృద్ధి పనులు నిలిచిపోయాయన్నారు. స్థానిక సమస్యలపై స్థానిక ఎమ్మెల్యేకు ఎలాంటి అవగాహన లేదని, మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో మూలనపడ్డ బ్లెడ్‌బ్యాంక్‌ను పట్టించుకున్న నాథుడే లేడని, ఆక్సిజన్ ఇచ్చేప్లాంటు నడవట్లేదన్నారు. అప్పట్లో 13మంది డాక్టర్లుంటే ఇప్పుడు ముగ్గురే ఉన్నారని అన్నారు. మణుగూరు పట్టణాభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందన్నారు. మంత్రి సీతక్క రామానుజవరం రైల్వేలైను భూనిర్వాసితులకు అప్పట్లో ఉద్యోగాలిప్పిస్తామన్నారు ఇప్పుడు ఏమైందో చెప్పాలన్నారు. రాష్ట్ర అధినాయకత్వం ఆదేశిస్తే సీతక్కపై పోటీచేస్తానని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు మండల పట్టణ బీఆర్ఎస్‌పార్టీ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, మాజీ జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ముత్యం బాబు, అడపా అప్పారావు, ముద్దంగుల కృష్ణ, నూకారపు రమేష్, బోశెట్టి రవి, యూసఫ్‌షరీఫ్, ప్రభుదాస్, మేకల రవి, జావిద్‌పాల్గొన్నారు.

## వేతనాలు పెంచాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 ఓబ్‌లోడింగ్ కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో శనివారం దుర్గా కంపెనీ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసూరి శంకర్, వరదల సమ్మయ్య, రవికుమార్, బి.గోపాల్, రాంచందర్, శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ మహారాజ్ జయంతి ముగింపు వేడుకలు

ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



ఇల్లందు నియోజకవర్గ స్థాయి సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ముగింపు వేడుకలు ఈనెల 24న నిర్వహించడం జరుగుతుందని ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 24న స్థానిక జెకె కాలనీలోని సింగరేణి స్కూల్ క్రీడా మైదానం (బ్లాక్ డైమండ్ స్టేడియం) లో ఉదయం శోభయాత్ర, మహా భోగ్ భంజారో, నైవేద్య ప్రసాద వితరణ, సద్భావన్ సభ, అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా బంజారా కవులు, కళాకారులచే ఆట, పాట, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ వేడుకలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, ధర్మ జాగరణ సేన రాష్ట్ర అధ్యక్షుడు ధర్మ గురువు భోజ మహారాజ్ లు హాజరుకానున్నట్లు తెలిపారు.

## ప్రపంచ ఆలోచన దినోత్సవం

ఇల్లందు అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ ఉద్యమ నిర్మాత బేడేన్ పావెల్ జన్మదిన వేడుకలు (వరల్డ్ తింకింగ్ డే) ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్ఓటూ జియం రామస్వామి స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించి బేడేన్ పావెల్ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి సర్వమత ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని కాపాడేందుకు సరిహద్దుల్లో సైనికులు ఏవిధంగా రేయింబవళ్ళు శ్రమిస్తారో, స్కౌట్స్ అండ్ గైడ్స్ సమాజంలోని రుగ్మతలను నిర్మూలించేందుకు కృషి చేయాలన్నారు. క్రమశిక్షణ, దేశభక్తి, జాతీయభావాలు, పెంపొందించుకొని బాలభటులు సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. బాలభటులు రూపొందించిన గైడ్స్ ప్రదర్శించిన సాహస ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని తెలిపారు. అనంతరం వివిధ క్యాంపులలో పాల్గొన్న స్కౌట్స్ అండ్ గైడ్స్ వారితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, పాఠశాల కరెస్పాండెంట్ సుధాకర్, ప్రధానోపాధ్యాయుడు బి. శ్రీనివాస్, స్కౌట్ మాస్టర్స్ సంగాల సుధాకర్, జి.మహేష్ కుమార్, గైడ్ క్యాప్టెన్ టి. స్రవంతి, ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కె. సాయిస్వరూప్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సర్వోత్తమ రెడ్డిని గెలిపించండి

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త :

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని బిజెపి నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీకాలేజీ,సింగరేణి హైస్కూల్, బొజ్జాయిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులను కలసి పులి సరోత్తమ రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమస్యలపై ప్రశ్నించే గొంతుక సరోత్తమ రెడ్డి మోదీ ప్రతినిధిగా మీముందుకు వచ్చిన సరోత్తమ రెడ్డిని అత్యధిక మెజారిటీతో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరటం జరిగినది.ఈ కార్యక్రమంలో బి జె పి జిల్లా మాజీ కన్వీనర్ నాల్లా సోమసుందర్, నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపీ కృష్ణ,పట్టణ కన్వీనర్ మురళీకృష్ణ, పవన్ బానోతు,శివం, సంతు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

పట్టణంలోని మార్గదర్శిని హైస్కూల్ లో శనివారం ఘనంగా ప్రపంచ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏవిఎస్ రాధాకృష్ణ, పాఠశాల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు లు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమ స్థాపకుడు రాబర్ట్ బాడెన్ పౌల్ జన్మదినాన్ని పురస్కరించుకుని తమ పాఠశాల మార్గదర్శిని హై స్కూల్ లో ప్రపంచ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. తమ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ను ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ తమ ఉమ్మడి నమ్మకాలను నిలుపుకోవడానికి, వారి విజయాలను ప్రతిబింబించటానికి, వారి లక్ష్యాలకు కట్టుబడి ఉండటానికి ఈ దినోత్సవాన్ని ఒక వేదికగా చేసుకుంటారని తెలిపారు. అదేవిధంగా ప్రపంచ ఆలోచన దినోత్సవంగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ దినోత్సవం మానవుల మధ్య ఐకమత్యం, సంఘీభావం, సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. మార్గదర్శిని హైస్కూల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తమ పాఠశాల నుండి ప్లకార్డులు, నినాదాలతో స్థానిక జగదాంబ సెంటర్ వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, పాఠశాల స్కౌట్స్ మాస్టర్ ఎస్ఆర్ అజిత్ కుమార్, గైడ్స్ కెప్టెన్ జ్యోతి, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## టిడిపి అంటే కేసిఆర్‌కు భయమెందుకు

ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ రూపంలో తెలంగాణ రాజకీయాల్లోకి వస్తున్నారని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల వ్యాఖ్యలు చేయడం ఏమిటని, అసలు తెలుగుదేశం పార్టీ అంటే కేసీఆర్ కు ఎందుకంత భయమని టీడీపీ ఇల్లందు నియోజకవర్గ నేత ముద్రగడ వంశీ ప్రశ్నించారు. శనివారం స్థానిక విలేకరులతో ముద్రగడ వంశీ మాట్లాడుతూ.. మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చంద్రబాబు నాయుడును తెలంగాణలో కాలు పెట్టనివ్వలేదని అహంకారపూరితమైన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ప్రాంతాల పేరిట వైషమ్యాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో స్వార్థబుద్ధితో వ్యవహరించిన కేసీఆర్ చంద్రబాబును విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ విజన్ కలిగిన నాయకుడని స్పష్టం చేశారు. ఆనాడు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుకు తెలుగుదేశం వైఖరి తెలుపాలంటే, తెలంగాణకు అనుకూలంగా టిడిపి లేఖ ఇవ్వలేదా అని గుర్తు చేశారు. రాష్ట్రం విడిపోయిన అన్నదమ్ముల వలె రెండు రాష్ట్రాలు ఉండాలని చెప్పిన మహా నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రస్తుత ఏపి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను ప్రగతి భవన్ కు ఆహ్వానించలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ తాను టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చి ఇతర రాష్ట్రాల్లో తిరగవచ్చుని, తెలంగాణ గడ్డపై పుట్టిన తెలుగు దేశం. పార్టీని, చంద్రబాబు నాయుడును విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. 2009లో చంద్రబాబు నాయుడు దయతోనే కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్ గెలిచారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ పొత్తు లేకుండా వాళ్ళు గెలిచేవారా అని ప్రశ్నించారు. ఆనాడు చంద్రబాబు నాయుడు తెలంగాణ ప్రాంతంలో చేసిన అభివృద్ధి ఆయన దూర దృష్టిని ప్రజలకు వివరిస్తూ మీరు ఓట్లు అడగలేదని గుర్తు చేశారు. మరల సెంటిమెంట్ రగిలించి లబ్ధి పొందాలని చూస్తున్నారని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలకు ఎంత మేలు జరిగిందో ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు చెబుతారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కుట్రపూరిత విద్వేషాలతో మాట్లాడడం మానేయాలని అలా మాట్లాడితే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి

టేకులపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



ఆకాల వర్షం వచ్చి రైతుల మొక్కజొన్న పంట గాలికి కింద పడిపోయి పంట పూర్తిగా దెబ్బతిన్నదని అదేవిధంగా ఎండబెట్టిన మిర్చి తడిసిపోయి రైతులు చాలా దుఃఖంలో ఉన్నారని తడిసిపోయిన మిర్చిని ప్రభుత్వ కొనుగోలు చేయాలని పడి పోయిన మొక్కజొన్న ఇతర పంటలను అంచనా ఏసి నష్టపరిహారం ఇవ్వాలని. వ్యవసాయ అధికారులు. నిర్లక్ష్యం చేయకుండా రైతులను ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల నాయకులు జర్పుల సుందర్ డిమాండ్ చేశారు.

## గాలి వాన ప్రభావం కారణంగా మొక్కజొన్న పంట పరిశీలించిన మండల ఏవో

టేకులపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

శుక్రవారం సాయంత్రం గాలి వాన ప్రభావం కారణంగా బేతంపూడి, దాసుతండ, సింగ్యా తండా,మద్దిరాలతండ, బద్దుతండ, కుంటల్ల ,ముక్కలబోడు గ్రామాలలో మొక్కజొన్న పంట పడిపోవడం జరిగింది. ప్రాథమిక అంచనా ప్రకారం 205 ఎకరాల్లో పంట పడిపోయినట్లు పరిశీలించి వ్యవసాయ శాఖకు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓఅన్నపూర్ణ, ఏ ఈ ఓ శ్రావణి , రైతులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణపనులను ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులుకోరం సురేందర్

టేకులపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

శనివారం టేకులపల్లి మండలం గంగారం పంచాయతీ మిట్టపల్లి గ్రామం నందు సీసీ రోడ్డు నిర్మాణ పనులను జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఈది గణేష్, పోషాలు, భూక్యా సర్దార్, వీరస్వామి, మూతి కృష్ణ, సుమన్, రవి, బాలరాజ్, చిట్టిబాబు, నగేష్, లక్ష్మయ్య, నర్సింహారావు, సుధీప్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన యాసరపు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందడంతో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ భౌతికాయానికి నివాళులర్పించారు. మండలంలోని పలు కార్యక్రమాల్లో కోరం సురేందర్ పాల్గొన్నారు.



## 25న దమ్మపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం

దమ్మపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

లయన్స్‌క్లబ్ దమ్మపేట ధ్వర్యంలో ఈనెల 25న మండల కేంద్రం దమ్మపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని క్యాంప్ చౌర్మన్ లయన్ దారా యుగంధర్ తెలిపారు. మంగళవారం ఉదయం 9గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకూ లయన్ కంటి ఆసుపత్రి వైరా వారి ఆధ్వర్యంలో దమ్మపేట విజన్ సెంటర్ దగ్గర గల లయన్ కంటి పరీక్షా కేంద్రంలో ఈ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సంపూర్ణ కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అర్హులైన పేదలకు అతి తక్కువ ఖర్చుతో అన్ని రకాల కంటి ఆపరేషన్‌లు చేయడం జరుగుతుందని, అతి తక్కువ ధరలకే కళ్ళద్దాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ రవిచంద్ర కంటి పరీక్షలు చేస్తారని కావున మండలంలోని ప్రజలు ఈ క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలని వచ్చేటప్పుడు ఆధార్ కార్డ్ లేదా రేషన్ కార్డు జిరాక్స్ తెచ్చుకోవాల్సిందిగా సూచించారు.

## రాణి రుద్రమరెడ్డిని పరామర్శించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు

నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఇటీవల మాతృవియోగం చెందిన రాణి రుద్రమరెడ్డి, రాణా ప్రతాప్‌రెడ్డిలను పట్టణంలోని వారి స్వగృహంలో బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ జయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు. అనంతరం పరామర్శించి, మృతిపట్ల తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ పరామర్శలో వరంగల్, ఖమ్మం,నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, పెసరు విజయచందర్‌రెడ్డి, కాంటెస్టెడ్ అభ్యర్థి పుల్లారావు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్‌లు పాల్గొన్నారు.



## స్కౌట్స్‌అండ్‌గైడ్స్ సేవలు స్ఫూర్తిదాయకం

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22 :

స్కౌట్స్ అండ్‌గైడ్స్ సామాజిక సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలులో భారత్‌స్కౌట్స్ అండ్‌గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్‌థింకింగ్‌డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. యువత స్నేహభావంతో సేవాదృక్పదంతో పనిచేయాలన్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 22న రాబర్ట్‌బాడెన్ పావెల్ జన్మదినాన్ని పురస్కరించుకొని వరల్డ్‌థింకింగ్‌డే కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. పిల్లలు స్కౌట్స్ అండ్‌గైడ్స్‌లో చేరేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, స్కౌట్స్ అండ్‌గైడ్స్ కెప్టెన్ బి.సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## బుదరావుపేట గ్రామంలో వ్యక్తి అదృశ్యం

ఖానాపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండలంలోని బుదరావుపేట గ్రామంలో ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన దరఖాస్తు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఖానాపురం మండలం బురావుపేట గ్రామానికి చెందిన గిరగాని శ్రీను(57) అనే వ్యక్తి పుట్టుకతో మూగ, చెవిటి అనునతడు తన భార్య రాణితో శుక్రవారం సాయంత్రం 7.30 నిమిషాలకు మూత్రవిసర్జనకు బయటకు వెళ్తానని సైగలతో చెప్పి ఎంతసేపటికి ఇంటికి రాలేదన్నారు. దీంతో చుట్టు పక్కల వారిని అడిగి వెతికినా ఆచూకి కనిపంచలేదని దీంతో పోలీసులకు దరఖాస్తు చేసినట్లు తెలిపారు. మృతుడి ఇంటి నుండి వెళ్లే సమయంలో నలుపురంగు 3/4 నిక్కరు, బ్లాక్ షర్ట్‌పై తెలుపు రంగు గీతలు గల షర్ట్ ధరించి ఎత్తు 5.1, రంగు తెలుపు రంగు కలదని కావున ఎవరికైనా ఇట్టి వ్యక్తి యొక్క సమాచారం తెలిసినచో 8712685234, 8712585025లకు సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన బొమ్మన ఐలయ్య అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. మృతుడి కుటుంబాన్ని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మాజీ ఎంపిపి కట్ల కోమల భద్రయ్య రైతు విమోచన సంస్థ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు, నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్‌లను బొమ్మన సాంబయ్య, బొమ్మ పూడిలను పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మాజీ ఎంపిటిసి మోర్తాల రాజు, నాయకులు నాగేశ్వర్‌రావు, పాషం పోశాలు, నల్లబెల్లి శోభన్, కుడుతాల రాజీరు, కందికొండ రవీందర్, నల్ల కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లు: చావ రవి

నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ఈ నెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం- నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి కోరారు. నర్సిరెడ్డి, గెలిస్తేనే ఓటరు గెలిచినట్లని ఇంకెవరు గెలిచిన వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అప్పుడు ఓటరు ఓడిపోతారని అన్నారు. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగ నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని నర్సిరెడ్డి చొరవతోనే బెట్ వివాదం పరిష్కారమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు, వచ్చాయని అన్నారు. తనకు మంజరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు తాటికాయల కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్‌ప్రసాద్, గండు కరుణాకర్, కే.రమేష్, ఎస్‌కె రావుఫ్, రాజిరెడ్డి, రాంబాబు, శ్రీకాంత్మహేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ కళాశాలలో ఆరోగ్య అవగాహన

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ అనిత అధ్యక్షతన శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ సంధ్యాల దీపికై హాజరై మాట్లాడారు. ముఖ్యంగా విద్యార్థినిలు పీరియడ్స్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. యుక్త వయస్సులో పరిశుభ్రత లోపించడం వలన అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. విద్యార్థినిలు చదువులో ముందుంజలో ఉండి భవిష్యత్‌లో ఆర్థిక స్వావలంభన సాధించే విధంగా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి నర్సింహారావు, స్టూడెంట్స్ కౌన్సిలర్ సాహెద, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దాతలు పరీక్ష సామాగ్రి అందించారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామానికి చెందిన శిల్పా జగదీశ్(ములుక సాంబయ్య) పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ములుక సాంబయ్య మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలలో అత్యధిక మార్కులు సంపాదించాలని తెలిపారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పాపమ్మ, ఉపాధ్యాయులు రవి, ఉమాదేవి, రజిని, అనుపమ, శ్రీనివాస్‌రెడ్డి, కౌశిర్, మంజుల, ఆఫీస్ సిబ్బంది, రాజశేఖర్, సునిల్, పద్మ, ఫౌండేషన్ సభ్యులు సిద్ద కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్‌రాజ్‌యాదవ్‌ను గెలిపించాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్‌రాజ్‌యాదవ్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ద్యాగల శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీసీ, మెపా సంఘాల ఆధ్వర్యంలో దుగ్గొండి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు హైస్కూల్లలో పనిచేసే ఉపాధ్యాయులను కలిసి ఉమ్మడి వరంగల్ ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి(ఎమ్మెల్సీ) ఎన్నికల్లో బీసీ సంఘాలు ఉపాధ్యాయులు, ఉద్యమకారులు సామాజిక సంఘాలు బలపర్చిన అభ్యర్థి సుందర్‌రాజ్‌యాదవ్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు 19వ నెంబర్‌పై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, ముదిరాజ్ మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు, బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు బండి విజయ, ముంజ లక్ష్మి, చల్లా నారాయణ, ఎల్లబోయిన కుమారస్వామియాదవ్, గుడికందుల వీరేశంలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేని షాపులను సీజ్ చేస్తున్న మున్సిపల్ అధికారులు

నర్సంపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

పట్టణంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న షాపులను మున్సిపల్ అధికారులు సీజ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ట్రేడ్ లైసెన్స్ లేని ఓ షాపు సీజ్ చేయగా ట్రేడ్ లైసెన్స్‌గా వ్యవహరిస్తున్న హాలీవుడ్ షూస్ షాపును సీజ్ చేశారు. ఈ సందర్భంగా సానిటరి ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ పట్టణంలో పలు రకాల షాపులు నిర్వహించే వారు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని, ట్రేడ్ లైసెన్స్, కాలపరిమితం ముగిసిన వారు లైసెన్స్‌ను రిన్యూవల్ చేసుకోవాలని తెలిపారు. అనాధికారికంగా షాపులను నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.



# సిపిఎం ఆధ్వర్యంలో సామాజిక శాస్త్రాల అధ్యయనం

కారేపల్లి; ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న సామాజిక శాస్త్రాల అధ్యయనం రెడ్ బుక్ డే కార్యక్రమాన్ని సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఆల్ ఇండియా మహాసభల్లో చర్చించే రాజకీయ సమీక్ష నివేదికపై సమీక్షించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలో దేశంలో రాష్ట్రంలో జిల్లాల్లో జరుగుతున్న అంతర్జాతీయ జాతీయ పరిణామాలపై ప్రతి శాఖ నుంచి పార్టీ సభ్యుడు ప్రజలు చర్చించి ఆలిండియా మహాసభల్లో



సిపిఎం తీసుకునే వ్యూహం ఎత్తుగడలపై సలహాలు సూచనలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సామాజిక శాస్త్రాల అధ్యయనమే లక్ష్యంగా సమాజంలో జరుగుతున్న పరిణామాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి నిరోధక చర్యలపై ప్రజలను చైతన్యపరిచి పోరాటాలకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. అందుకోసం ప్రతి కమ్యూనిస్టు అధ్యయనం చేయడం ద్వారానే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఆ సమస్యలకు పరిష్కారం చూపగలరని తెలిపారు .అందుకు రెడ్ బుక్కు డే కార్యక్రమం స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రజా ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు ఈ రెడ్ బుక్ డే కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర, సీనియర్ నాయకులు తుమ్మోజు రామ్మూర్తి, పార్టీ మండల కమిటీ సభ్యులు గుర్రం వెంకన్న పార్టీ శాఖ కార్యదర్శి లు పాపినేని నాగేశ్వరరావు,ఎర్రబెల్లి సతీష్, భాగం వెంకట అప్పారావు, పొట్లకాయల రమేష్, పాల్గొన్నారు.

# ఏఐసిఎస్ క్రికెట్ జట్టుకు ఏంపికైన తిలక్

### జిల్లా నుంచి ఎంపికైన మొదటి వ్యక్తి రాష్ట్రం తరఫున ఢిల్లీలో ఆడనున్న తిలక్

కారేపల్లి, ఫిబ్రవరి22: ప్రభాతవార్త

ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ క్రికెట్ టీంకు ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం సూర్య తండ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్ ఎంపికయ్యారు. ఇటీవల కాలంలో ఉద్యోగుల సంఘం క్రికెట్లో తిలక్ కిషోర్ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనబరిచారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలలో తనదైన శైలిలో నిరంతరం జట్టుకి అండగా నిలిచి గెలుపులో కీలకపాత్ర





పోషించారు. ఈ క్రమంలో రాష్ట్ర ఎంప్లాయిస్ సంఘం ఢిల్లీలో జరగబోయే ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ క్రికెట్ టీంకు ఎంపిక చేశారు. కాగా ఖమ్మం జిల్లా నుంచి ఏఐసిఎస్ టీంకు ఎంపికైన మొట్టమొదటి వ్యక్తిగా తిలక్ కిషోర్ చరిత్ర సృష్టించారు. త్వరలో ఢిల్లీలో జరగబోయే పోటీలలో తిలక్ కిషోర్ పాల్గొననున్నారు. తిలక్ కిషోర్ ఉద్యోగ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూనే, తమ సంఘానికి బాధ్యుడిగా వ్యవహరిస్తూ సహ ఉద్యోగులకు అండగా నిలిచేవాడు. దీంతోపాటుగా క్రీడలలో సైతం ఉన్నత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ఎంపిక కావడం పట్ల సహచర ఉద్యోగస్తులు, ఉన్నతాధికారులు ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తిలక్ కిషోర్ మాట్లాడుతూ జాతీయస్థాయి ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేసి, ఎంపిక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

వైరా,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

నేటి బాలలే రేపటి పౌరులని డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. వైరాలోని సుందరయ్యనగర్లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో మదన్మోహన్ రేపాల నల్గొండ వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర్రావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఆట వస్తువులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలు దేవుళ్ళతో సమానమని అన్నారు. పిల్లలకు ఈ వయసు నుండే క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకి అందిస్తున్న మెనూను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ పిల్లలకు గత 15 సంవత్సరాలుగా చిన్నారులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు మండలంలో అనేక కేంద్రాల్లో అందించామని వారికి కావాల్సిన డ్రెస్సులు బెంచ్లు బీరువాలు తదితర సామాగ్రిని ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్రావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, లయన్స్ సభ్యులు ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జున్రావు, రంగా సత్యనారాయణ, వై.బుచ్చిరామారావు, అంగన్వాడీ టీచర్ మట్టూరి శ్రీదేవి, ఆయా రేణుక తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రాణికి ఆర్థిక చేయూత

వైరా,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకు చెందిన దుగ్గిరాల బాలస్వామి కుమార్తె, రాణి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందిపడుతున్న విషయాన్ని తెలుసుకున్న వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతను అందించారు. అదేవిధంగా రాణితో పాటు చదువుకున్న తన స్నేహితులు కూడా ఆర్థికంగా రాణికి అండగా నిలిచారు. వీరంశెట్టి సీతారాములు ఆధ్వర్యంలో రాణిని కలిసి ఆమె వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థికంగా చేయూతను అందించారు. పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో రాణి బాధపడుతున్న విషయాన్ని తెలిసిన వెంటనే ఎంతో బాధ అనిపించిందని ఆమెకు ఆర్థికంగా చేయూతను అందించాలని ఉద్దేశ్యంతో వారి ఇంటికి వచ్చి వైద్య ఖర్చుల కోసం ఆర్థికంగా చేయూతను అందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆమెకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సీతారాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల ఏలీషా, దుగ్గిరాల జాకోబ్, గుడికి వెంకన్న, కుడిసేటి వెంకటేశ్వర్లు, బత్తుల శ్రీనివాసరావు, వినయ్, మోర్ శ్రీకాంత్, నవీన్, గాజుల మహేష్, నాగరాజు, చింతపల్లి బుజ్జి, దుగ్గిరాల మహేష్, అర్జున్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించిన నిందితునికి ఒకరోజు జైలు

కారేపల్లి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ప్రతినిత్యం పోలీసు శాఖ అప్రమత్తం చేస్తున్న క్రమంలో మద్యం ప్రియులు పట్టించుకోకుండా వాహనాలు నడుపుతున్న దృష్ట్యా పోలీసుల పరిశీలనలో పట్టుబడ్డ శివ కుమార్ అనే వ్యక్తికి శనివారం ఒక్కరోజు జైలు శిక్ష ఖరారు కావడంతో జైలుకు తరలించారు. వివరాల్లోకెళ్తే కామేపల్లి మండలానికి చెందిన శివ కుమార్ అనే వ్యక్తి ఇటీవల పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో మద్యం సేవించి వాహనం నడిపాడు. దీంతో అతనిపై కావడంతో ఒకరోజు జైలు శిక్షను ఖరారు చేయగా నిందితుడిని జైలుకు పంపారు. ఈ సందర్భంగా కారేపల్లి ఎస్ఐ మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు తరచుగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న క్రమంలోనే జరుగుతున్నాయని ఇటీవల జరిగిన పలు ప్రమాదాల ద్వారా అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా తో పాటు కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన పి డి

కారేపల్లి ఫిబ్రవరి22 ప్రభాత వార్త:

మండలంలో శనివారం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ సామ్య తండా లో క్యాటిల్ షెడ్ పొలాలకు వెళ్లే రహదారుల పనులు ఉపాధి హామీ కూలీల హాజరు వివరాలను డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సన్యాసయ్య పరిశీలించారు. పిడి మాట్లాడుతూజాబ్కార్డు ఉన్న ప్రతి ఒక్కరు వేసవి కాలంలోఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని నాలుగు నెలల పాటు గ్రామాల్లో ఈజీఎస్ పనులు ఎక్కువగా జరుగుతాయని, ప్రతి కూలీకి చేతినిండా పని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. కూ లీల హాజరు, కొలతలు వంటివి కచ్చితంగా పాటించాలన్నారు. ఎండలు పెరుగుతున్నందున పని ప్రదేశం లో నీడ, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ఏపీ ఓ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## పెద్దమ్మ తల్లి ఆలయానికి బీరువా బహుకరణ



కారేపల్లి, ఫిబ్రవరి22 ప్రభాతవార్త

కారేపల్లి గ్రామంలో కొలువై ఉన్న పెద్దమ్మతల్లి ఆలయానికి గ్రామానికి చెందిన చిరునోముల రామారావు, హైమావతి దంపతులు శనివారం బీరువాను వితరణగా అందజేశారు. ఆలయంలో అమ్మవారి చీరలు, ఇతర సామాగ్రి భద్రపరిచేందుకు బీరువా అవసరమైన నేపథ్యంలో మనవడు విహాన్ రామ్ జన్మించిన సందర్భంగా 20వేల రూపాయల విలువైన బీరువాను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ పూజారి మల్లికార్జున శర్మ దాతల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి బీరువా వితరణ పట్ల కమిటీ సభ్యులు దాతలకు శుభాకాంక్షలు తెలిపారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. కాగా ఆలయంలో పోతురాజును ప్రతిష్టించి సంవత్సరం పూర్తి కావచ్చిన నేపథ్యంలో ఆలయంలో ప్రత్యేక నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తురక నారాయణ, పిల్లి వెంకటేశ్వర్లు, తురక రాంబాబు, పేర్ని వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, రావూరి పందరి, సంగు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నగదువస్తు రూపంలో కమిటీ సభ్యులకు వితరణ



కారేపల్లి ఫిబ్రవరి22 ప్రభాత వార్త:

మండల కేంద్రమైన కారేపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మార్చి రెండవ తేదీన శ్రీ గోవింద మాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాల నిర్వహణ కొరకు పలువురు వితరణ చేసినట్లు దేవాలయ కమిటీ ముఖ్య నిర్వాహకులు తుమ్మోజు రామమూర్తి, వేములూరి కోటాచారి తెలిపారు శనివారం మండల కేంద్రమైన కారేపల్లికి చెందిన కేశగాని నవాబు గౌడ్లక్ష్మీ జ్ఞాపకార్థం వారి కుమారుడు శ్రీనివాస్ గౌడ్ పది వేల116, అలాగే ప్రముఖ వ్యాపారి ఎర్ర కృష్ణమూర్తి జ్ఞాపకార్థం అతని కుమారుడు ఎర్ర మాధవ్ ఐదువేల116 రూపాయలు,ప్రముఖ అర్చకులు గోదావరి ఈశ్వర శాస్త్రి కుమారుడు గోదావరి నాగసాయి శర్మ జ్ఞాపకార్థం ఐదు వేల116,రాజస్థాన్ మిఠాయి దుకాణం యజమాని ఐదు వేల116 రూపాయలు అన్నప్రసాద వితరణ కొరకు ఒరుగంటి నాగేశ్వరరావు దుర్గాదేవి దంపతుల కుమారుడు రంగనాథ్శ్రీ వనిత దంపతులు 80 కేజీల పెరుగు,బాదావత్ హాథిరామ్ 15 కేజీల వేరుశెనగ నూనె డబ్బా తోపాటు ఐదు కేజీల పెరుగును దేవాలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. దేవాలయ అభివృద్ధికి సహకరించిన దాతలకు ఈ సందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతోజు లక్ష్మణాచారి, అద్దంకి వీరభద్ర చారి, పోలోజు రామాచారి, ఉపేంద్రచారి, గుండోజు కృష్ణమాచారి, రావూరి నాగేశ్వరరావు, మోదేపల్లి వాసుదేవాచారి గుండోజు శ్రీనివాసచారి, కల్లూరి వీరభద్రాచారి కల్లూరి, నాగేంద్ర చారి, గుండోజు రాంబ్రహ్మాచారి, సంగు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం మెటీరియల్ తో ఇల్లు మరమ్మత్తులు

## అధికారుల పర్యవేక్షణ లోపం

## ఇష్ట రాజ్యంగా కాంట్రాక్టర్లు...

సత్తుపల్లి ఫిబ్రవరి 22 ప్రభాత్ వార్త


సింగరేణి బాంబు బ్లాస్టింగ్ ప్రభావం వలన ఇల్లు దెబ్బతింటున్నాయ ని గత కొన్ని రోజులుగా బాధితులు ఆందోళన చేపట్టి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన దరిమెల ఎట్టకేలకు సింగరేణి యాజమాన్యం స్పందించి



దెబ్బతింటున్న ఇళ్ల మరమ్మత్తులకు అంగీకరించింది. దీనిలో భాగంగా సత్తుపల్లి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో దెబ్బతిన్న ఇల్లు మరమ్మతులు చేయటానికి గాను సింగరేణి సంస్థ టెండర్ పిలవడంతో ఈ పనులు చేయటానికి టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఈ ఇల్లు మరమ్మత్తులు చేసే విధానంలో నాసిరకం సిమెంటు, ఇసుక, మెటీరియల్ తో ఇష్ట రాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నారని బాధితులు మొరపెట్టుకుంటున్నారు. దెబ్బతిన్న ఇల్లు స్థానంలో కొన్ని ఇళ్లకు రేకులు వేసి మిగతా దెబ్బతిన్న గోడలను ప్లాస్టింగులు చేసి బాధితులకు కాంట్రాక్టర్లు అప్పజెప్పే పనిలో నిమగ్నమయ్యారు. చేసిన కొన్ని ఇల్లు సైతం స్లాబులు కురుస్తూ పేచ్చుకలు ఊడుతున్నాయని



బాధితులు మొరపెట్టుకుంటున్నారు. శనివారం మరమ్మత్తులు జరుగుతున్న ఇళ్లను కొందరు పాత్రికేయులు సైతం పరిశీలించి కాంట్రాక్టర్లు వాడే మెటీరియల్ సైతం చూసి ఆశ్చర్యపోయారు. సింగరేణి యాజమాన్యం టెండర్ లో పిలిచిన ఎస్టిమేట్ లకి కాంట్రాక్టర్లు చేసే మెటీరియల్ లో సిమెంటు ఇసుక ఇతరకాల మెటీరియల్ విషయాల్లో చాలా నాసిరకంగా కనిపించడం చూసి పాత్రికేయుల ముందు బాధితులు సైతం మొరపెట్టుకోవటం జరిగింది. సిమెంట్ విషయంలో 53 గ్రేడ్ వాడవల్సింది కేవలం 43 గ్రేడ్ సాగర్, నాగార్జున, తదితర రకాలు అవి కూడాను గడ్డకట్టినయి మరియు తక్కువ సిమెంట్ పోసి ఎక్కువ ఇసుక కలిపి తాపీ మేస్త్రిలు నిర్మాణాలు చేపట్టటాన్ని బాధితులు సైతం ఆవేదనకు గురవుతున్నారు. మరమ్మత్తులు చేసినటువంటి కొన్ని ఇల్లు సైతం కాంట్రాక్టర్లు అధికారుల పర్యవేక్షణ లేకపోయేటప్పటికీ తుతూ మంత్రంగా చేసి వదిలేసి సొమ్ములు బాధితులు ఆరోపిస్తున్నారు. అసలే బాంబ్ బ్లాస్టింగ్ల వల్ల ఇల్లు దెబ్బతింటున్నాయని తాము కష్టపడి సాధించుకున్న ఇల్లు సైతం మరమ్మతులు శాశ్వతంగా ఉంటాయని ఆశతో ఉన్నామని కానీ కాంట్రాక్టర్ల మరమ్మతులు తీరు విషయంలో మా ఆశలు అడియాసలు అవుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి మరమ్మతులు చేయటానికి గాను మొత్తం 150 ఇల్లు మరమ్మతులకు సింగరేణి టెండర్లు పిలిచినట్లు తెలిసింది. దాదాపు ఈ ఇంటి మరమ్మతులకు సింగరేణి ఒక్కో ఇంటికి రెండున్నర నుంచి మూడు లక్షల రూపాయలు వరకు



హెచ్చిస్తున్నప్పటికీ ఈ మరమ్మత్తులు విషయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోయేటప్పుడికి తాపీ మేస్త్రి లే అంతాతామై మరమ్మతులు చేస్తున్నారని బాధితుల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. సివిల్ ఎస్సీ రవికుమార్ వివరణ : సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో బాంబు బ్లాస్టింగ్ లో దెబ్బతిన్న ఇళ్ల ను నాసిరకం మెటీరియల్ తో మరమ్మతులు చేస్తున్న విషయం సివిల్ ఎస్సీ రవికుమార్ దృష్టికి శనివారం ప్రభాతవార్త తీసుకెళ్లగా పరిశీలించి క్వాలిటీ మెటీరియల్ తో మరమ్మత్తులు చేపిస్తామని ఆయన చెప్పారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు



వేంసూర్,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త.

వేసవి కాలంలో బాటసారులు,ప్రజలు,మూగజీవాల,ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజారాం,తహశీల్దార్ బాబ్జీ ప్రసాద్ లు గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.అన్ని గ్రామ పంచాయతీలలో ప్రధాన కూడళ్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసి త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు.మండల కేంద్రంలోని మండల కార్యాలయాల సముదాయాల వద్ద శనివారం వేంసూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఇరువురు అధికారులు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో, మండల పరిషత్ కార్యాలయ సూపరెండెంట్ కల్పన, సీనియర్ సహాయకులు శాస్త్రి,జూనియర్ సహాయకులు శ్రీనివాస్,ఐకేపీ సీసీ షేక్ షబ్బీర్ ఖాన్,వి.ఓ.ఏ. లు కంచర్ల లక్ష్మీనారాయణ,కాటూరి మణి,జయకుమారి,వహీదా, పూరేటి సీత,ఐకేపీ అకౌంటెంట్ పర్సా అరుణ,మండల పరిషత్ కార్యాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్ లు చెన్నారావు,నరసింహారావు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన అధికారులు

కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్సీ కార్పొరేషన్ ఈడి కే.నవీన్‌బాబు, తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ శనివారం సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి మెనూ అమలును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించటం హర్షనీయమన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన జలగం

సత్తుపల్లి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



జలగం కుటుంబానికి అత్యంత సన్నిహితుడు గంగారం మాజీ సర్పంచి విశ్రాంతి ఉపాధ్యాయుడు సొసైటీ డైరెక్టర్ రాచమల్ల కృష్ణమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జలగం ప్రసాదరావు మండల పరిధిలోని గంగారం గ్రామంలోని ఆయన స్వగృహానికి శనివారం వెళ్లి కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కృష్ణమూర్తి మృతి చెందిన విషయాలు గురించి కుమారులు రాచమల్ల దిలీప్ నవీన్ కుమార్, రామారావు ( రాము) లను అడిగి తెలుసుకున్నారు. కృష్ణమూర్తి తో గతంలో వ్యక్తిగతంగా ఉన్న అనుభవాలు రాజకీయ సంబంధాలను జలగం ప్రసాద్ కొద్దిసేపు నెమరు వేసుకున్నారు. అనంతరం వారి కుటుంబీకులకు ధైర్యం చెప్పి వారి కుటుంబానికి జలగం ప్రసాదరావు సానుభూతి తెలిపారు.

## నీలాద్రిలో మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్ల పర్యవేక్షణ

పెనుబల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



శ్రీ నీలాద్రీశ్వర ఆలయ పరిసరాలను మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పోలీస్ ఉన్నతాధికారులు శనివారం పరిశీలించారు. లా అండ్ ఆర్డర్ ఎస్పీ ప్రసాద్‌రావు నీలాద్రీశ్వర ఆలయ పరిసరాలను, ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెనుబల్లి మండలం శ్రీ నీలాద్రీశ్వర స్వామి జాతర ఏర్పాట్లను అడిషన్ ఎస్పీ ప్రసాదరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి రఘు, సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగం, ఎస్ఐ కె. వెంకటేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## బీరవల్లి బ్రదర్స్ సేవలు గ్రామానికి ఆదర్శనీయం



కల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కటుకూరి తిరుపతమ్మ ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే. అందులో భాగంగా శనివారం జరిగిన ఆమె దశదిన కర్మకు అదే గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త బీరవల్లి శ్రీనివాసరావు, కల్లూరు మాజీ ఎంపిసి సభ్యులు బీరవల్లి రఘులు కలిసి రూ. 10 వేలు గ్రామ ప్రజల సమక్షంలో ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు బీరవల్లి బ్రదర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీఆర్ నరసింహారావు, బీరవల్లి వెంకట నారాయణ, వాడపల్లి లాలు, దామాల వెంకటేశ్వర్లు, బీరవల్లి మోహన్‌రావు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపిన ఆళ్ళకుంట

కల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఫైల్‌పై సంతకం చేసిన మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆళ్ళకుంట నరసింహారావు ధన్యవాదాలు తెలిపారు. 6399 అంగన్‌వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేయగా ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ చేస్తారని, మొత్తం 14236 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దయానంద్



కల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ ఖాన్‌ఖాన్‌పేటకు చెందిన రాయి నారాయణ (లేటు) - పుల్లమ్మ దంపతుల కుమారుడి వివాహ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ హాజరై నూతన వధూవరులు స్నేహ - శ్రీకాంత్‌లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాగం నీరజా ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల ప్రచారం

రుద్రంపూర్, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:

మండలంలోని రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివిఆరం బిజెపి ఎమ్మెల్సీ టీచర్స్ అభ్యర్థి పులి సరోతమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బడే రమేష్, సోప్పరి క్రాంతి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవహక్కుల కమిషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా అర్జున్ నియామకం



*కూసుమంచి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :*
అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ఖమ్మంజిల్లా, కూసుమంచి మండలం, మునిగేపల్లి గ్రామ నివాసి సిరిపురపు అర్జున్ నియమితులయ్యారు. ఈ మేరకు ఇండియా నేషనల్ చైర్మన్ గౌస్ శనివారం ఉత్తర్వులు అందజేసినట్లు అర్జున్ తెలిపారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ మానవ హక్కులకు భంగం జరగకుండా కాపాడి సమస్యలను పరిష్కరించడానికి కృషిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించిన బాధ్యులందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తాను గతంలో ఖమ్మంజిల్లా కార్యదర్శిగా, వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేసి అనేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు అప్పగించిన బాధ్యతను కూడా నిర్వర్తిస్తానని తెలిపారు.

## నర్సింహులగూడెం ఎత్తిపోతల పథకానికి మహర్దశ

*కూసుమంచి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :*



కూసుమంచి మండలంలోని నర్సింహులగూడెం ఎత్తిపోతల పథకం ఫేజ్ 2లో పంటను సాగుచేస్తున్న రైతుల కష్టాలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో తీరనున్నాయి. మండలంలోని కిష్టాపురం, తురకగూడెం, కూసుమంచి గ్రామాలలో పలు రకాల పంటలను సాగు చేస్తున్న రైతులు సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో యువజన కాంగ్రెస్ నాయకుడు చెన్ను వెంకటరమణ చొరవతో మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. తక్షణమే నీటి పారుదల శాఖ ఇన్‌చార్జ్ డీఈ బాణాల రమేష్‌రెడ్డితో మాట్లాడి రైతులకు త్వరితగతిన వెంటనే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనిలో భాగంగా మంగళవారం సాయంత్రంలోగా విద్యుత్ సమస్యను పరిష్కరించి సాగునీరు అందించాలని అధికారులను మంత్రి ఆదేశించినట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు బారి వెంకటేశ్వర్లు, నెల్లూరి శ్రీనివాస్, ఆడెపు గురప్ప, బారి వీరస్వామి, ఆడెపు ఉపేందర్, బారి శేఖర్, ఆడెపు వినోద్, బారి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నింధితులను పట్టుకున్న పోలీసులు

*పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త:*
రూ.27 లక్షల విలువైన సిగరెట్ల భారీ చోరీ కేసును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు చేదించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో డిఎంఆర్ ఎంటర్ప్రైజెస్ గోడౌన్ లో జనవరి 3న సిగరెట్ల కాటన్‌లు భారీ చోరీ జరిగింది. యజమాని శివ (ఐటీసీ డిస్ట్రిబ్యూటర్) ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దిగి విచారణ చేపట్టారు.సిగరెట్ల చోరీ ఘటనలో పురోగతి సాధించిన పాల్వంచ పోలీసుల విచారణలో రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు దొంగలను, సిగరెట్లను కొనుగోలు చేసిన మరో వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.. రాజస్థాన్‌కు చెందిన అశోక్, మనీష్, పాల్వంచలో ఓ కిరాణా షాపులో గుమస్తాలుగా పని చేస్తూ చిల్లర దొంగతనాలకు అలవాటు పడిన వీళ్ళు డిఎంఆర్ ఎంటర్ప్రైజెస్ గోడౌన్ లో నిలువ ఉంచిన 27లక్షల విలువైన గోల్డ్ ఫ్లాక్ సిగరెట్లు జనవరి 3న దొంగిలించి, చాకచక్యంగా వాటిని హైదరాబాదులోని బోయిన్పల్లి చెందిన ఒక వ్యాపారికి అమ్మి సొమ్ము చేసుకున్నారు.. తర్వాత వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తూ పాల్వంచలో అనుమానస్పదంగా వ్యవహరించడంతో పోలీసులు వారిని పట్టుకుని విచారించగా దొంగలించిన విషయం బయటపడింది.. వారి వద్ద ఐదు లక్షల నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్నారు.. వీరి వద్ద సిగరెట్లు కొనుగోలు చేసిన బోయిన్పల్లికి చెందిన వ్యాపారిని కూడా అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.. మరో ఇద్దరు రాజస్థాన్ కి చెందిన నిందితులు పరారీలో ఉన్నట్లు వారిని కూడా త్వరలోనే పట్టుకొని అరెస్టు చేస్తామని పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో సీఐ సతీష్‌కుమార్, ఎస్సై రాఘవయ్యలు పాల్గొన్నారు.

## నాణ్యమైన ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*
రైతులకు నాణ్యమైన ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని కూసుమంచి ఏడిఏ సరిత వెల్లడించారు. శనివారం రాజేశ్వరపురం, చెన్నారం,రామచంద్రాపురం సొసైటీలలోని ఎరువుల గిడ్డంగులను ఆమె తనిఖీ చేసారు. స్టాక్ రికార్డులను ఆమె పరిశీలించారు. అలాగే, పలు ఎరువుల దుకాణాలను ఆమె తనికీ చేసి స్టాక్ రిజిష్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ సరిత మాట్లాడుతూ ఎరువుల డీలర్‌లు ప్రతిరోజు తప్పని సరిగా ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల స్టాక్ వివరాలను రైతులకు కనబడే విధంగా బోర్డుల పై రాసి ఉంచాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారిణి ఎం.రాధ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*కూసుమంచి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండల పరిధిలో నేడు (ఆదివారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనుందని ఏఈ అశోక్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా, చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం చేపట్టడం కారణంగా సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అంతరాయం ఉదయం 9గంటల నుంచి 12 గంటల వరకు ఉంటుందని ఆయన తెలిపారు. కావున వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. 12 గంటల తరువాత సరఫరా యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు.

## బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ నాయకులు



*కూసుమంచి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :*
ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో చికిత్స పొంది ఇంటికి చేరిన బాధితులరాలు కూసుమంచి మండల పరిధి నేలపట్ల గ్రామానికి చెందిన తాటికొండ రేణుకను కాంగ్రెస్ జిల్లా నాయకుడు భూక్యా సురేష్ నాయక్ పరామర్శించారు. శనివారం మండల నాయకులతో కలిసి ఆయన రేణుక నివాసానికి వెళ్లి 50కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా సురేష్‌నాయక్ మాట్లాడుతూ రేణుక గుండె ఆపరేషన్ కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారస్‌తో రూ 2.5 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల నాయకులు సురేష్ నాయక్‌ను అభినందించారు. రేణుక త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హఫీజుద్దీన్, కొరివి వెంకటరత్నం, టీపీసీసీ అధికార ప్రతినిధి మంకెన వాసు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మంచ్య నాయక్, ఎన్‌పీ చారి, ఆత్మకమిటీ డైరెక్టర్ చిలకబత్తిని రామారావు, కళ్లెం శేషిరెడ్డి, బెల్లంకొండ కిరణ్‌కుమార్, కొక్కిరేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ తొలి,మలిదశ ఉద్యమకారుల ఆత్మీయసమ్మేళనం

*కూసుమంచి, ఫిబ్రవరి 22 (ప్రభాతవార్త) :*
కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌నందు తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారుల ఆత్మీయసమ్మేళనం నిర్వహించనున్నట్లు ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య తెలిపారు. శనివారం ఈ సమావేశానికి ఇప్పటికే ఉద్యమంలో పనిచేసిన ప్రతిఒక్కరికీ ఆహ్వానం అందించామని, సకాలంలో అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం జిల్లా తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## యువత ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకోవాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*



యువత ఉపాధి అవకాశాలను అంది పుచ్చుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. ఇందు కోసం ఈ నెల 24వ తేదీ సాయంత్రం 3గంటలకు నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎలక్ట్రిక్ వైరింగ్ పై 30 రోజుల పాటు విద్యార్ధులకు, యువతకు శిక్షణా తరగతులను ప్రార ంభించనున్నట్లు ఆమె శనివారం స్ధానిక విలేకరులకు తెలిపారు. ఈ శిక్షణా తరగతులలో విద్యార్ధులు, యువతకు ఎలక్ట్రిక్ వైరింగ్ చేయడానికి తెలియవలసిన రెసిస్టర్, కెపాసిటర్ వంటి వాటి పై అవగాహన కల్గించడం, వివిద ఎలక్ట్రిక్ పరికరాలను ఉపయోగించడంతో పాటు ఎలక్ట్రిక్ వైరింగ్ చేసేటప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి వివరిస్తారని ఆమె చెప్పారు. కళాశాల విద్యార్ధులతో పాటు స్ధానికంగా ఉన్న యువత కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతికశాస్త్రం అధ్యాపకులు, కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## చెన్నారంలో ll క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత



*నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*
చెన్నారం గ్రామం నందు ఒక ఇంటిలో అక్రమంగా దాచి ఉంచిన దాదాపు 11 క్వింటాళ్ళ రేషన్ బియ్యంను శనివారం ఎస్‌బి పోలీసులు పట్టుకున్నారు. మండ్రాజుపల్లి గ్రామంకు చెందిన తాటికొండ కృష్ణయ్య అనే వ్యక్తి ఎక్స్ఎల్ బైక్ పై చెన్నారం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కొనుగోలు చేసిన రేషన్ బియ్యంను ఒక ఇంటిలో దాచి ఉంచారనే సమాచారం మేరకు ఎస్‌బి పోలీసులు తనిఖీ చేసి పట్టుకున్నారు. పట్టుబడిన రేషన్ బియ్యంను నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌కు తరలించి విచారణ జరుపుతున్నట్లు సమాచారం.

## యువత స్వశక్తితో ఆర్ధికంగా ఎదగాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*



యువత స్వశక్తితో ఆర్ధికంగా ఎదగాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి నందు నూతనంగా ఏర్పాటు చేసిన పూరి పాప్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మోర మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, జానకిరామ్‌రెడ్డి, సాయిచందు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# "పుష్ప" సినిమాను తలపిస్తున్న అభయారణ్యం

**టూరిస్టులకు, సినిమా షూటింగ్‌లకు కేంద్రంగా ఉమ్మడి జిల్లా అడవులు**

**35వేల ఎకరాల్లో విస్తరించిన అడవి**

**పులులు, వన్యప్రాణుల సంచారం**

**అభయారణ్యంలో కాకతీయుల నాటి దేవాలయాలు, కట్టడాలు**

**పర్యాటకులను కనువిందు చేస్తున్న పులిగుండాల కనకగిరి అడవులు**

ఖమ్మం ప్రభాతవార్త: "పుష్ప" సినిమాను తలదన్నే రీతిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అడవులను మైమరిపిస్తున్నాయి. 35వేల ఎకరాల్లో విస్తరించిన ఈ అడవులు పులులకు,







వన్యప్రాణులకు కిలకిలరావాలు విచే పక్షులకు కేంద్రంగా పులిగుండాల కనకగిరి అడవులు మైమరిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాలోని తల్లాడ రేంజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలూరుపాడు, చంద్రుగొండ రేంజ్ పరిధిలోని, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ, వి.యం.బంజర, ఏన్కూరు, జూలురుపాడు, చంద్రుగొండ మండల పరిధిలో దాదాపు 25వేల ఎకరాల అభయారణ్యం నేడు టూరిస్టులకు సినిమా షూటింగ్‌లకు కేంద్రంగా నిలవబోతుంది. దశాబ్దాల కాలం నాటి ఈ అడవుల్లో మానవుని సంచారం నామమాత్రంగా ఉండేదని తాజాగా ఈ అడవులపై ఫారెస్ట్ అధికారులు సహాసోపేతమైన చర్యలు చేపట్టి దేశానికే దిక్సూచిగా ఉండేలా తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టబోతున్నారు. శనివారం డిఎఫ్‌వో సిద్దార్ధ విక్రమ్‌సింగ్ నేతృత్వంలోని ఫారెస్ట్ అధికారులు జర్నలిస్టుల బృందం సంయుక్తంగా 35వేల ఎకరాల అడవులను అందులో ఉన్న విశిష్టతలను పరిశీలించారు.

**– వన్యప్రాణుల సంచారం** :పులిగుండాల అదే విధంగా కనకగిరి అభయారణ్యంలో తాజాగా 12 చిరుతపులులు, 10 ఎలుగుబంట్లు, వందలాది జింకలు, నెమలులు, 40రకాల పక్షులు ఉన్నట్లు డిఎఫ్‌వో వెల్లడించారు. ఈ ఫారెస్ట్ పరిధిలో వన్యప్రాణుల సంచారం నానాటికి పెరుగుతుందని కనువిందు చేస్తున్న గుట్టలు 2500 మీటర్ల ఎత్తు కలిగి ఉన్నాయని, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ లేని పక్షులు, ఈ అభయారణ్యంలో గుర్తించినట్లు తెలిపారు.

**– కాకతీయుల నాటి దేవాలయాలు :** ఈ అభయారణ్యంలో దాదాపు 30కిలోమీటర్ల మేర పర్యటించిన నేపథ్యంలో ఆనాటి కాకతీయులు నిర్మించిన పురాతన దేవాలయాలు పరిశీలించడం జరిగింది. ప్రతాపరుద్రుని కాలంలో శివాలయం గుడి ఆనవాళ్లు ఉన్నాయి. ఎత్తైన పర్వత శిఖరం పైన వీరభద్రస్వామి ఆలయం చూపరులను కనువిందు చేస్తుంది. ఆలయంలో వీరభద్రస్వామి సతిసమేత మూర్తుల విగ్రహాలు ఉన్నాయి. ఆనాటి కాలంలో తవ్విన ఏనుగుల మోట బావి, పల్లెరు బావి, కోనేరులు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఎత్తైన పర్వతాల నడుమ ఉన్న ఈ కోనేటిలో దశాబ్దాలుగా నీటి నిలువ తరగకుండా ఉండటం విశేషం. దాదాపు 50కిపైగా గుట్టలు ఎత్తైన పర్వత శిఖరాలు మాదిరిగా నలుదిక్కులా ఈ గుట్టలు చూపరులను కట్టి పడేస్తున్నాయి.

**– పుష్ప సినిమాను తలపిస్తున్న అడవి :** ఈ అడవులు పుష్ప సినిమాను తలపించేలా ఉన్నాయి. ఎటు చూసినా ఎత్తైన చెట్లు పొదలు, ఘాటు రోడ్లు, అరణ్యంలో వెళుతున్న క్రమంలో వన్యప్రాణులు



దాడులు చేస్తాయమోనన్న ఓ వైపు వెంటాడుతుండగా మరోవైపు చీకటి పడితే తిరిగి వస్తామన్న భయాందోళన వెళ్లిన వాహనాలు మధ్యలో నిలిచిపోతే వన్యప్రాణులకు ఆహారంగా మారాతమనే భయం వెన్నుల్లో వణుకు పుట్టిస్తున్నాయి. కొండల నడుమ పులిగుండాల ప్రాజెక్టు నీటితో ఆకట్టుకుంటున్నాయి. ఈ నీటిని తాకేందుకు ఏ క్షణాన ఏ పులి ఏ జంతువు వచ్చి తాగుతాయో వాటిని చూడాలన్న తపన రెట్టింపు అవుతోంది. ఇతర రాష్ట్రాల్లో ఉన్న అడవులకు ధీటుగా ఖమ్మం ఉమ్మడి జిల్లాలో పెద్ద ఎత్తున అడవులు విస్తరించి ఉండటం ఒక వరంగానే చెప్పుకోవాలి.

**– టూరిస్టులకు సినిమా షూటింగ్‌లకు కేంద్రంగా :** ఖమ్మంకు దాదాపు 50కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ అడవులు కాలక్రమేణ అడువులకు వెళ్లుతున్న కొద్ది దాదాపు అడవిలో 3గంటలు ప్రయాణం చేస్తే దట్టమైన అడవి, 50కిపైగా కొండలు, ఒక చోట పేర్చినట్లుగా చూపరులను కట్టి పడేస్తున్నాయి. కొండ శిఖరానికి వెళ్లేందుకు ఫారెస్ట్ అధికారులు, ఘాట్ రోడ్లను జెసిబిల సహాయంతో రోడ్డు మార్గాన్ని వేశారు. ఫారెస్ట్ అధికారులకు చెందిన జిబుల సహాయంతో ఈ అడవిల్లోకి ప్రవేశిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఇటీవల పర్యటించారు. టూరిస్టులకు ఒక ఆహ్లాదకరమైన వాతావరణంగా చూపించాలని సినిమా షూటింగ్‌లకు ఇతర ఆల్బమ్‌లకు పర్యాటక ప్రాంతంగా ఒక అద్భుతమైన లోకేషన్‌ను తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. గతంలో ఎన్నడూ కూడా వెలుగులోకి రాని ఈ అడవుల అందాలు తాజాగా వెలుగులోకి రావటంతో రాష్ట్ర నలుమూలల నుంచి ఈ అడవి అందాలు చూసేందుకు మక్కువ చూపిస్తున్నారు.

**– మహాశివరాత్రికి అభయారణ్యంలో జాతర:** వచ్చే మహాశివరాత్రికి ఈ అభయాణ్యంలో ఉన్న శివాలయం వద్ద మహా జాతర నిర్వహించేందుకు నిర్వహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా చుట్టు పక్కల మండలాలే కాకుండా ఉమ్మడి జిల్లాలకు చెందిన ప్రజలే కాకుండా మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఇతర రాష్ట్రాల నుంచి ఈ జాతరకు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆలయ నిర్వహకులు పూజారి వెల్లడించారు. ప్రతి మహాశివరాత్రి సందర్భంలో గిరిజనులు, ఆదివాసీలు, ఇతర సంపద వర్గాల ప్రజలు ఈ జాతరకు వచ్చి మొక్కలు తీర్చుకుంటారని ఈ ఏడాది కూడా మరింత పటిష్టంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వహకులు తెలిపారు.

**– ఉమ్మడి జిల్లాకే ఆదర్శప్రాయం ఈ అడవులు :** పులుల సంచారం, వన్యప్రాణులు, పక్షుల కిలకిల రావాలతో పులిగుండాల, కనకగిరి అడవులు మైమరిపిస్తున్నాయి. ఆహ్లాదకరమైన వాతావరణం చూపరులను కట్టిపడేసే సోయగాలులు, దూరంగా కనిపించే గిరిజన తండాలు, ఒళ్లు గగ్గొరు పర్చే పర్వతశ్రేణి, ఘాట్ రోడ్లు, దారి మధ్యలో వాగులు, వంకలు, అడ్డు వచ్చే వన్యప్రాణుల సంచారం చూపరులను కట్టిపడేస్తున్నాయి. వీటిని మరింత అభివృద్ధి చేసేందుకు అటవీశాఖ యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ పర్యటనలో డిఎఫ్‌వో సిద్దార్ధ విక్రమ్ సింగ్, ఎఫ్‌డివో మంజుల, ఎఫ్ఆర్‌వో ఉమ, టాస్క్‌ఫోర్స్ శ్రీనివాసరావు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కిషోర్‌కుమార్, పలువురు బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# నయనానందకరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నయనానందకరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహోత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం,



మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# భద్రాద్రి సీతామహాలక్ష్మి అమ్మవారికి బంగారు గాజులు వితరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీసీతామహాలక్ష్మి అమ్మవారికి హైద్రాబాద్‌లోని జూబ్లీహిల్స్‌కు చెందిన డీ.మహీధర్‌రెడ్డి, మంజుల దంపతులు 4 బంగారు గాజులను బహూకరించారు. వీటి విలువ రూ.3,70,070లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం శ్రీస్వామి వారి దర్శనార్ధం విచ్చేసి ఈ గాజులకు దేవస్థాన పర్యవేక్షకులు కత్తి శ్రీనివాస్, లింగాల సాయిబాబాలకు అందజేశారు. ఈ సందర్భంగా మహీధర్‌రెడ్డి దంపతులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లను గావించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి, శ్రీస్వామి వారి మహాలడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

## ఘనంగా ఏపూరి రాజారావు పెళ్లి వేడుకలు

వైరా,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వరనయంలో టివి9 చానల్ రిపోర్టర్ లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా సీనియర్ సభ్యులు ఏపూరి రాజారావు నర్మద దంపతుల పెళ్లిరోజు వేడుకలను సుందరయ్యనగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. కేక్ కటింగ్ చేసి లయన్స్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటువంటి పెళ్లి రోజులు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మిఠాయిలు తినిపించి వివాహ వార్షికోత్స వ అభినందనలు తెలియజేశారు. పెళ్లిరోజు సందర్భంగా ఏపూరి రాజారావు దంపతులు వైరాలోని వేద పాఠశాల దగ్గర ఉన్న గోశాలకు రూ.1500లు విలువైన గ్రాస్ అందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కోశాధికారి మరికంటి రాంగోపాల్, ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత, సభ్యులు రంగా సత్యనారాయణ, పులి కృష్ణార్జున్‌రావు, వై.బుచ్చిరామారావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా సద్గురు శ్రీసంత్‌సేవాలాల్ జయంతి వేడుకలు

వైరా,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: వైరా మున్సిపాలిటీ 20వ వార్డులో సద్గురు శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రేస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ బంజారా నాయకులు, కాంగ్రేస్ పార్టీ ఎకాంగ్రేస్ నాయకులు ఘనస్వాగతం పలికి తండాలో ఉన్నటువంటి బొడ్డురాయి, ఊరేగింపుగా వెళ్లి కొబ్బరికాయ కొట్టి ఆంజనేయస్వామి ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించి వారి ఆశీస్సులు తీసుకొని బోగ్ బండారా కార్యక్రమంలో నాయకులతో కలిసి పాలొనగన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం దేశం గర్వించదగ్గ గొప్ప వ్యకినత బంజారాలు సన్మార్గంలో నడుచుకోవాలని అనేక బోధనలు చేసి వారి మనుడ ఎలా సాగించాలో తెలియపరిచన గొప్ప ఆధ్యాతినమక వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ సద్గురు శ్రీసేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి పల్లెలో నిర్వహించాలని తీసుకున్న నిర్ణయానికి చాలా సంతోషంగా ఉండాలని బంజారా ఐక్యలతో ఉండే సేవాలాల్ మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, సూతకాని జైపాల్, గుగులోతు లక్ష్మీబాయి, సిపిఎం పార్టీ నాయకులు భూక్యా వీరభద్రం, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పాలేటి నర్సింహారావు, బిడికె.రత్నం, ఫణితి శ్రీను, దార్న రాజశేఖర్, పల్లపు కొండలు, బత్తుల గీత, శ్రీను, ధీరావత్ వెంకటేశ్వర్లు, గుగులోతు రాము, వాంకుడోతు బీక్యా, తేజావత్ నాగేశ్వరరావు, బాలమ్మ, సక్కుబాయి, గుడిపూడి సురేష్, షేక్ పండు, గుగులోతు దుర్గ, తేజావత్ రవి, తేజావత్ రాము, గుగులోతు రాము, జాని, గడసందుల దర్గయ్య, ఉపేందర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడే తెలంగాణ గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్ష

వైరా,ఫిబ్రవరి22,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం వైరాలోని గురుకుల పాఠశాలలో జరుగుతుందని పాఠశాల చచీప్ సూపరిండెంట్ బి.రమ ఓ ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో 192 మంది విద్యార్ధులు పరీక్ష వ్రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి ఉదయం 10గంటలకు చేరుకోవాలని 11 గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. బ్లూ, బ్లాక్ బాల్ పాయింట్ పన్నులు, హాల్ టికెట్, పరీక్ష ప్యాడ్ తెచ్చుకోవాలని రమ తెలిపారు.

## 24 నుండి అవధూతేంద్ర సరస్వతి స్వామి మందిర వార్షికోత్సవాలు

కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: హరే రామ నామ భగవన్నామాన్ని సంకీర్తనల



రూపంలో విశ్వ వ్యాప్తం చేసిన మహానీయుడు అవధూతేంద్ర సరస్వతి స్వామి వారి స్మృతి మందిర వార్షికోత్స వాలు ఈ నెల 24వ,తేది నుండి నిర్వహిస్తున్నట్లు భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజి శనివారం తెలిపారు.కామేపల్లి మందిరంలో ఈ నెల 24 నుండి మార్చి 3వ,తేదీ వరకు అఖండ హరే రామ నామ సంకీర్తన సప్తహాలు జరుగుతాయని, అదే విధంగా హనుమాన్ చాలీసా పారాయణం, నగర సంకీర్తన, మహాత్ముల దివ్య ఉపన్యాసాలు జరుగుతాయని అన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టాలి

### - ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు రజాక్



రుద్రంపూర్, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త: స్థానిక సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్, ఐ.ఎన్.టి.యు.సి బృందం సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ సమస్యలను ఉద్యోగులని అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ... సత్తుపల్లిలో ఉద్యోగుల కుటుంబాలు నివసించుటకు సింగరేణి యాజమాన్యం సుమారు మూడు సంవత్సరాల క్రితం సింగరేణి క్వార్టర్స్ నిర్మించినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా కాలనీలో మౌలిక సదుపాయాలు యాజమాన్యం కల్పించలేదని తెలియజేశారు. సత్తుపల్లిలో సింగరేణి మొదలై 20 సంవత్సరాల గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు కనీస మౌలిక వసతులు కల్పించకపోవడంపై కార్మికులు విచారం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. పి.వి.ఎన్ కాలనీ మౌలిక వసతులు మెరుగుపరచాలని, ఉద్యోగుల సంక్షేమం విషయమై యాజమాన్యం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాలనీలో ఉద్యోగులు వివిధ శుభకార్యాల నిర్వహణ కోసం కమ్యూనిటీ హాల్ వెంటనే నిర్మించాలని , వాకింగ్ ట్రాక్ , కాలనీ కార్మిక వాడలలో లైటింగ్ , కాలనీ అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్నందున కాలనీ ప్రహరీ చుట్టూ ఓవర్ హెడ్ లైటింగ్ , ఓపెన్ జిమ్ , సూపర్ బజార్ , కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటీకి వెళ్లే మార్గంలో స్మశాన వాటిక ఉండడంవల్ల ఇబ్బంది పడుతున్నారని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని , కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండటంవల్ల ఉద్యోగుల కుటుంబాల భద్రత నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు ( జి.ఎం చర్చల ప్రతినిధి ), గౌస్ ( బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ) , తీగల క్రాంతి కుమార్ ( బ్రాంచ్ సెక్రటరీ ) , సీతారామరాజు ( బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ )రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , చాంద్ , రఫీ , రామచందర్ , యాకూబ్ , మోహన్ , మురళి , నాగేందర్ , శ్రీధర్ , బాలకృష్ణ , రాము , ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా వరల్డ్ థింకింగ్ డే

కొత్తగూడెం, ఫిబ్రవరి 22 - ప్రభాతవార్త: భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో వరల్డ్ థింకింగ్ డేను ఘనంగా నిర్వహించారు. స్కౌట్ ఉద్యమాన్ని స్థాపించిన లార్డ్ బాడెన్‌పావెల్, గర్ల్ గైడ్స్ ఉద్యమాన్ని స్థాపించిన అతని భార్య లేడీ ఒలేవ్ బాడెన్‌పావెల్ పుట్టినరోజును వరల్డ్ థింకింగ్ డే గా జరుపుకోవటం మనందరికీ తెలిసిన విషయమే. ఈ కార్యక్రమం ముందుగా స్కౌట్ ఆనవాయితీ ప్రకారం సర్వమత ప్రార్థనతో ప్రారంభించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరి గుండా శ్రీనివాస్ స్కౌట్ అండ్ గైడ్స్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్కౌట్ అండ్ గైడ్స్ ను ఉద్దేశించి అందరూ తప్పకుండా రాష్ట్రపతి అవార్డు వరకు వెళ్ళాలని, అలాగే దేశవ్యాప్తంగా జరిగే జంబోరి వంటి క్యాంప్ లలో చురుకుగా పాల్గొనాలని అన్నారు. సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ జాయింట్ సెక్రటరీ కె. సునీల్ కుమార్, సింగరేణి కాలరీస్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతా శారదా, కబ్స్, బుల్బుల్స్, స్కౌట్, గైడ్స్, రోవర్స్ , రేంజర్స్, యూనిట్ లీడర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన అధికారులు

కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్సీ కార్పొరేషన్ ఈడి కే.నవీన్‌బాబు, తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్ శనివారం సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి మెనూ అమలును పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించటం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, ఆర్‌ఐ బి.విజయ, హెచ్ఎం శైల, రవికుమార్, మాలపోలు రమేష్, పాల్గొన్నారు.

## పులిగుండాలను సందర్శించిన మడుపల్లి పాఠశాల విద్యార్థులు



మధిరరూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైసింగ్ ఇండియా పీల్డ్ విజిట్‌లో భాగంగా మడుపల్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు శనివారం పెనుబల్లి మండలం కనకగిరి గుట్టల సమీపంలో ఉన్న పులిగుండాల ప్రాజెక్టును సందర్శించారు. పులిగుండాలలోని ప్రకృతి సౌందర్యాన్ని, రిజర్వాయర్, అటవీ వృక్ష జంతుజలాన్ని విద్యార్థులంతా ఆసక్తిగా తిలకించారు. ప్రకృతిలో అడవుల ప్రాముఖ్యత, జీవజలాల మనుగడ, జీవవైవిధ్యాన్ని, జలవనరులను సంరక్షించుకోవడం, ప్లాస్టిక్ లేని జీవితం గురించి డీఆర్‌డీవో సురేష్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జేసీడీవో తులసీ, జిల్లా పీఎం స్కీం బాధ్యుడు భానుప్రకాష్, డీఈవో సోమశేఖరశర్మ, ఏఎంవో రవికుమార్, సీఎంవో రామకృష్ణ, ఎంఈవో వై.ప్రభాకర్, సతీష్, ప్రధానోపాధ్యాయుడు తోట నర్సింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబసభ్యులకు ఉచిత కంటి వైద్యశిబిరం



మధిరరూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మధిర సర్కిల్ పరిధిలో ఉన్న పోలీసు కుటుంబసభ్యులందరూ ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రైయినీ ఐపీఎస్ అధికారి రిత్విక్‌సాయి సూచించారు. శనివారం మధిర సర్కిల్ కార్యాలయంలో ఖమ్మానికి చెందిన శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మధిర సీఐ మధు ఆధ్వర్యంలో పోలీసు కుటుంబసభ్యులందరికి ఉచితంగా కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మధు, బోనకల్ ఎస్ఐ మధుబాబు, సర్కిల్‌లోని పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు




పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అధికారులను ఆదేశించారు. కొత్తలింగాల క్రాస్ రోడ్డులో చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... నిబంధనలకు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు.వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు.ఇసుక అక్రమంగా రవాణా చేసిన, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు.అధికారులు సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా పెట్టి పూర్తి స్థాయిలో నిర్మూలించాలని సూచించారు.జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్థానం, అలాంటి ఉల్లంఘన. అక్రమాలపై కేసులు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బి.సాయికుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫైలెట్ ప్రాజెక్టు గ్రామం పొన్నెకల్లును సందర్శించిన అధికారులు

## ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంపై లబ్దిదారులకు అవగాహన



**కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులతో శనివారం అధికారులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో జి.రవీందర్, మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవీ మధుసూదన్ సమావేశంలో మాట్లాడుతూ... మండలంలో ఫైలెట్ ప్రాజెక్టు



కింద ఎంపికైన పొన్నెకల్ పంచాయితీలో 59మంది ఇందిరమ్మ ఇండ్లకు అర్హత కలిగి ఉన్నారని, వారందరికి మంజూరు పత్రాలు ఇవ్వటం జరిగిందని తెలిపారు. పత్రాలు వచ్చిన వారందరూ మార్చి 10 వరకు ముగ్గులు పోసుకొని బేస్మెంట్ లెవల్ వరకు కట్టుకోవాలని, అట్టి వారికి రూ.లక్ష వెంటనే ఖాతాలో జయ చేయడం జరుగుతుందని, మిగతా రూ.1లక్ష రూఫ్ లెవల్ స్లాబ్ వేసిన తర్వాత రూ.2లక్షలు మొతర్త పూర్తి అయిన తర్వాత రూ.1లక్ష దపాలా వారీగా ఇవ్వటం జరుగుతుందని, హౌసింగ్ ఇంజనీరింగ్ కొలతలకు తగ్గకుండా లబ్దిదారులు ఇండ్లు నిర్మించుకోవాలని కోరారు. అలాగే డ్వాక్రా గ్రూప్‌లో ఉన్న మహిళలకు రూ.1లక్ష లోను రూపంలో ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. దీంతో లబ్దిదారులందరూ సంతోషం వ్యక్త పరచి, సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపి అతి త్వరలోనే అందరం ఇండ్లు నిర్మించుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ, ఏఈ, పంచాయితీ కార్యదర్శి వసంత, గ్రామ పెద్దలు గింజల నర్సింహారెడ్డి, వల్లభనేని అశోక్, లబ్దిదారులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

**కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**



ఇల్లందు సింగరేణి గ్రౌండ్‌లో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి, భోగ్ బండారో కార్యక్రమంను ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అజ్మీర సుశీలభాయ్ శనివారం తెలిపారు. ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు నాయక్ సారధ్యంలో అధికారిగా మహోత్సవం నిర్వహిస్తున్నందున నియోజకవర్గ పరిధిలోని బంజరాలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి తండా నుంచి బంజారా సమాజం తరలిరావాలని కోరారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబ్‌బాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌లు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. జాతి కోసం కష్టపడే సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, గోర్ భాయ్ బానో అందరూ కలసి రావాలని కోరారు.

# కామేపల్లిలో ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్‌బాబు



**కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**
కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని ఖమ్మం ఎస్సీ కార్పొరేషన్ ఈడి, సెక్టోరియల్ ఆఫీసర్ కే.నవీన్‌బాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ ఏర్పాట్ల వివరాలు, సౌకర్యాలను తహశీల్దార్ సిహెచ్ సుధాకర్‌ను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, ఆర్ఐ బి.విజయ, రెవిన్యూ జూనియర్ అసిస్టెంట్ మోసం రవికుమార్, రికార్డు అసిస్టెంట్ మాలపోలు రమేష్, రెవిన్యూ సిబ్బంది, హెచ్‌ఎం ఏ.శైల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖాధికారులకు ఘన సన్మానం



**కామేపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో పూర్వ మండల విద్యాశాఖాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, నూతన మండల విద్యాశాఖాధికారి గుగులోత్ వెంకట్‌ను కామేపల్లి రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించి వారి సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.... పూర్వపు ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు విద్యాశాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులకు నిస్వార్ధంగా సేవలు అందించారని, విషయం పట్ల పూర్తి అవగాహనతో అంకితభావంతో పనిచేశారని అన్నారు. అదే విధంగా నూతన ఎంఈవో జి.వెంకట్ మండలంలో ఉపాధ్యాయులతో సమన్వయంతో పని చేస్తున్నారన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు, పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులు, ఉపాధ్యాయులకు మెరుగైన మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారనితెలిపారు. ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీజీ టీటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు మాలోత్ రామారావు, ఆప్టా రాష్ట్ర అధ్యక్షులు సౌకత్ అలీ, టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.లింగానాయక్, టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వి.శ్యామ్‌సుందర్, పిఆర్టీయు రాష్ట్ర కార్యదర్శి ఎల్.బాలాజీ, టీఎస్ యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.నర్సింహారావు, వివిధ సంఘాల మండల నాయకులు బోడ నాగు, తేజావత్ వెంకన్న, జక్కుల వెంకటేశ్వర్లు, జర్పుల దేవ్‌సింగ్, గుగులోత్ దేవ్లా, దస్రు, యశోద, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్‌లు కొమ్మినేని వెంకటేశ్వర్లు, అమిరినేని దయానంద్, ఎంఐసి కో ఆర్డినేటర్ బాలాజీ, సిఆర్‌పిలు సక్రామ్, చందులాల్, మోహన్, రమేష్, సూరిబారి, సివో శ్రీను, ఎంఆర్‌సి సిబ్బందిచిప్పలపల్లి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.